www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
05.02.2024
సంపుటి:2 సంచిక:110

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ వినిపించింది. ఆదివారం సెక్రటేరియట్‌లో సుదీర్ఘంగా సాగిన కేబినెట్ భేటీలో మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో భాగంగా.. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ పథకాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో ముఖ్యంగా టీఎస్‌ను ఇకపై టీజీగా మార్చుతూ నిర్ణయం తీసుకుంది.

## టీఎస్ కాదు.. ఇక టీజీ..

- ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలకు ఓకే..
- రూ. 500లకే సిలిండర్, - 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్
- రాష్ట్ర గీతంగా 'జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం'..
- కవి 'అందెశ్రీ' రచించిన గీతానికి కేబినెట్ ఆమోదం
- తెలంగాణ తల్లి విగ్రహ రూపం, చిహ్నం మార్చాలని నిర్ణయం
- 'కుల గణన' చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ఫిబ్రవరి 8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- తెలంగాణ కేబినెట్ లో జరిగిన కీలక నిర్ణయాలు



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలులో భాగంగా.. మరో రెండు పథకాలను అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. ఈ మేరకు కేబినెట్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెక్రటేరియట్‌లో రేవంత్ రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన కేబినెట్ సమావేశంలో.. రూ.500కే గ్యాస్ సిలిండర్‌తో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కంరెట్ పథకాల అమలుపై మంత్ర వర్గం చర్చించింది. కాగా.. ఈ రెండు పథకాల అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక.. వీటితో పాటు మరిన్ని అంశాలపై కూడా చర్చించిన కేబినెట్ .. సంచలన నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 'ఆరు గ్యారంటీల' పై మంత్రి వర్గం సుదీర్ఘంగా చర్చించినట్టు మంత్రులు వివరించారు. ఇందులో సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని.. మరో రెండు పథకాలపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించనున్నట్టు మంత్రులు వెల్లడించారు. మరిన్ని కీలక అంశాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రులు వివరించారు. అందులో.. టీఎస్ ను టీజీగా మార్చడానికి కూడా కేబినెట్

..మిగతా 2 లో

పార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ.. తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త రాజకీయ రగడ మొదలైంది. కృష్ణానదిపై ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం కేఆర్ఎంబీకి అప్పగించిందని బీఆర్ఎస్ పార్టీ విమర్శలు గుప్పించింది. దీనికి అదేస్థాయిలో అధికార పార్టీ కౌంటర్ ఇచ్చింది. కేసీఆర్ వల్లే ఈ పరిస్థితి వచ్చిందని.. అసెంబ్లీలో దీనిపై చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.




## కృష్ణ.. కృష్ణా..!

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ముదురుతున్న కృష్ణానది నీళ్ల పంచాయితీ!

- ప్రభుత్వం చేతగాని తనం వల్లే కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు
- కృష్ణా జలాలు కేంద్రం చేతిలో పెట్టడంపై బీఆర్ఎస్ ఫైర్
- కేసీఆర్ వల్లే అంటూ.. అధికార కాంగ్రెస్‌పార్టీ కౌంటర్
- న్యాయమైన వాటా దక్కే వరకు ప్రాజెక్టులు అప్పగించం
- రాష్ట్ర ప్రజలకు క్లారిటీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఈ వ్యవహారంపై అసెంబ్లీలో 2 రోజులు చర్చకు సిద్ధం
- కేటీఆర్, హరీశ్‌రావు ఎవరు మాట్లాడినా సమాధానమిస్తం
- కేసీఆర్ సభకు హాజరు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో కృష్ణా జలాల పంచాయతీ పతాకస్థాయికి చేరుకుంది. ప్రాజెక్టులు కేఆర్ఎంబీ పరిధిలోకి వెళ్లడానికి మీరంటే మీరే కారణమని అధికార, విపక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ చేతిగానితనం వల్లే ప్రాజెక్టులు కేఆర్ఎంబీ పరిధిలోకి వెళ్లాయని బీఆర్ఎస్ నేతలు కొద్దిరోజులుగా విమర్శిస్తున్నారు. కృష్ణా జలాలపై పెత్తనాన్ని తెలంగాణ ప్రభుత్వం కేంద్రం చేతిలో పెట్టిందని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు పదే పదే ఈ విషయంలో ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తుండడంతో.. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి దీనిపై వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో కేసీఆర్‌పై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తగ్గిపోవడానికి కారణం కేసీఆరే అని ఆరోపించారు. 2004 నుంచి 2023 వరకు కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారణం మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే అని ధ్వజమెత్తారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కేవరకు.. ఇతర అంశాలు పరిష్కారమయ్యేవరకు ప్రాజెక్టులు అప్పగించబోమని స్పష్టం చేశారు. కృష్ణా జలాల అంశంపై వివరణ ఇవ్వడంతోపాటు.. ఈ మొత్తం వ్యవహారంలో ఏం జరిగిందనే అంశంపై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రెండు రోజులు చర్చ చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సమావేశాల్లో కేసీఆర్ తప్పకుండా పాల్గొనాలని సవాల్ విసిరారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరు మాట్లాడినా.. సమాధానం చెప్పడానికి తాము సిద్ధమని రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరగడం ఖాయంగా కనిపిస్తోంది.



## కాంగ్రెస్‌ను మడతపెట్టుడే..

- హామీలు అమలుచేయలేకపోతే ఊరుకోం
- వందరోజులు చూసి బొందపెడతాం
- లంకె బిందెల కోసం దొంగలే తిరుగుతారు
- జనాలకు కాంగ్రెస్ పాలన అర్థమవుతోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ చార్‌సౌ బీస్ హామీలను చూసి ప్రజలు మోసపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఉప్పల్ జోష్ చూస్తుంటే అధికారంలో మనం ఉన్నామా? కాంగ్రెసోడు ఉన్నాడా? అర్థం కావడం లేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరిలో గెలుపు మనదేనన్నారు. కాంగ్రెస్‌ను మల్కాజ్‌గిరిలో మడత పెట్టి కొట్టుడేనన్నారు. 420 హామీలు చూసి జిల్లాలో జనం మోసపోయారన్నారు.

కాంగ్రెస్ మాటల ప్రభుత్వం, చేతల ప్రభుత్వం కాదని జనం తెలుసుకున్నారని చెప్పారు. వందరోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్‌ను బొందపెట్టుడేనన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడే భాషను జనం చూసి అసహ్యించుకుంటున్నారన్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని.. లంకె బిందెలు కోసం దొంగలు తిరుగుతారన్నారు. గతంలో రేవంత్ రెడ్డి అదే కావచ్చని.. నాకైతే తెల్వదన్నారు. రేవంత్‌రెడ్డి లాగా తాము తిట్టగలుతామని.. మొన్నటి ఫలితాలు మన మంచికే వచ్చాయని అనుకుంటున్నానన్నారు. చీకటి ఉంటేనే వెలుగు విలువ తెలుస్తుందని.. నికృష్ట కాంగ్రెస్ పాలన ఎలా ఉంటుందో జనానికి తెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంబిసి ఛైర్మెన్ తాడురి శ్రీనివాస్, మాజీ కార్పొరేషన్ ఛైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ,భద్రారెడ్డి కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, ఉద్యమకారులు ,మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేజ్రీవాల్‌కు నోటీసులు

### మూడ్రోజుల్లో ఆన్సర్ ఇవ్వాలి:ఢిల్లీ పోలీసులు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



ఆప్ శాసనసభ్యులను కొనుగోలు చేసేందుకు బీజేపీ యత్నిస్తోందన్న ఆరోపణల కేసు దర్యాప్తులో భాగంగా సీఎం కేజ్రీవాల్‌కు ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు శనివారం నోటీసు అందజేశారు. ఆరోపణలకు సంబంధించి మూడ్రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి నివాసం వద్ద దాదాపు ఐదు గంటలు హైడ్రామా చోటుచేసుకుంది. "మేం ఆయన (కేజ్రీవాల్)కు నోటీసు అందజేశాం. ఆయన మూడ్రోజుల్లోగా లిఖితపూర్వకంగా బదులివ్వాలి" అని ఓ పోలీసు అధికారి తెలిపారు. భాజపా నేతలు సంప్రదింపులు జరిపిన ఆప్ శాసనసభ్యుల పేర్లను వెల్లడించాల్సిందిగా కూడా క్రైమ్ బ్రాంచ్ సిబ్బంది కేజ్రీవాల్‌ను కోరారు. అదే సమయంలో నోటీసును ముఖ్యమంత్రి నివాసంలోని అధికారులకు అందజేసినట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. అంతకుముందు ముఖ్యమంత్రి నివాసానికి క్రైమ్‌బ్రాంచ్ అధికారులు వెళ్లగా అక్కడ హైడ్రామా చోటుచేసుకుంది. ఏ చట్టం ప్రకారం ముఖ్యమంత్రికి వ్యక్తిగతంగా నోటీసు అందజేయాలని భావిస్తున్నారని ఆప్ నేతలు పోలీసులను నిలదీశారు.

**సమన్లకు కేజ్రీవాల్ స్పందించడంలేదు: ఈడీ**

దిల్లీ మద్యం విధానంతో ముడిపడిన నగదు అక్రమ చలామణి వ్యవహారానికి సంబంధించి దిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేస్తున్నప్పటికీ ఆయన విచారణకు హాజరు కావడం లేదని పేర్కొంటూ న్యాయస్థానంలో ఈడీ ఫిర్యాదు దాఖలుచేసింది. ఈ మేరకు అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దివ్య మల్హోత్ర ఎదుట ఫిర్యాదు దాఖలు చేయగా.. తదుపరి విచారణ ఈ నెల ఏడుకు వాయిదా పడింది.



..మిగతా 2 లో

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూతురు శ్రీనిధి పొలిటికల్ ఎంట్రీ..

- నల్గొండ ఎంపీ బరిలో నిలిచేందుకు సన్నాహాలు?
- కాంగ్రెస్‌పార్టీలో పెరుగుతున్న వారసులు పోటీ
- ఎంపీ సీటు కోసం జానారెడ్డి కుమారుడు రఘువీర్‌అప్లై..
- తనకే టికెట్ వస్తుందన్న ధీమాలో పటేల్ రమేశ్‌రెడ్డి

## తెలంగాణలో మరోసారి ఐఏఎస్‌ల బదిలీ..

- టీఎస్‌పీఎస్సీకి కొత్త కార్యదర్శిగా నవీన్ నికోలస్
- ఎస్సీ, ఎస్టీ గురుకులాల సెక్రటరీగా కె. సీతాలక్ష్మి

..మిగతా 2 లో

## ప్రతి ఒక్కరికీ నెలకు రూ. 25 వేల పింఛన్!

### పద్మశ్రీ అవార్డుల గ్రహీతలకు రూ. 25 లక్షలు

- అవార్డులతో బయటకు రాని వారు కూడా వస్తారు..
- గొప్ప వ్యక్తుల ప్రోత్సాహంతో ప్రజాపాలనను కొనసాగిస్తం
- వెంకయ్య నాయుడుకు రాష్ట్రపతి అయ్యే అన్నీ అర్హతలు
- నటనలో ఎంతో చిత్తశుద్ధి ఉన్న గొప్ప వ్యక్తి చిరంజీవి
- కవులు, కళాకారులను ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యత
- 'పద్మ' అవార్డు గ్రహీతల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

..మిగతా 2 లో





## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూతురు

# శ్రీనిధి పొలిటికల్ ఎంట్రీ..

- నల్గొండ ఎంపీ బరిలో నిలిచేందుకు సన్నాహాలు?
- కాంగ్రెస్‌పార్టీలో పెరుగుతున్న వారసులు పోటీ
- ఎంపీ సీటు కోసం జానారెడ్డి కుమారుడు రఘువీర్‌అప్లై..
- తనకే టికెట్ వస్తుందన్న ధీమాలో పటేల్ రమేశ్‌రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, ఫైర్ బ్రాండ్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఏ అంశం అయినా.. ఔట్‌అండ్‌రైట్‌గా ముక్కుసూటిగా మాట్లాడుతూ నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు కోమటిరెడ్డి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఘన విజయం సాధించి ప్రస్తుతం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పనిచేస్తున్నారు. అయితే, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాజకీయ వారసురాలిని రంగంలోకి దింపేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన కూతురు శ్రీనిధిని నల్లగొండ ఎంపీగా పోటీ చేయించాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు అనేకమంది పోటీ పడుతున్నారు. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో సీటు త్యాగం చేసిన నేతలంతా టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో కచ్చితంగా గెలిచే ఛాన్స్ ఉండటంతో నల్లగొండ సీటు హాట్ కేకులాగా మారింది. ఇక్కడి నుంచి పోటీ చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే జిల్లాలో ఎప్పటినుంచో చక్రం తిప్పుతున్న కోమటిరెడ్డి టికెట్ పై కన్నేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన కూతురికి టికెట్ కోసం ప్రయత్నాలు మొదలెట్టారని ప్రచారం కూడా జరిగింది. అనూహ్యంగా కోమటిరెడ్డి కుటుంబం నుంచి పవన్ అనే వ్యక్తి దరఖాస్తు చేసుకున్నారు. అంతేగాకుడా నల్గొండ సీటు కోసం జానారెడ్డి కుమారుడు రఘు వీర్ కూడా దరఖాస్తు చేసుకున్నారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కోసం చివరివరకు పోరాటం చేసి.. త్యాగానికి సిద్ధమైన పటేల్ రమేశ్‌రెడ్డి కూడా ధీమాగా ఉన్నారు. మరి నల్లగొండ టికెట్ ఎవరిని వరిస్తుందో చూడాలి.




# తెలంగాణలో మరోసారి ఐఏఎస్‌ల బదిలీ..

- టీఎస్‌పీఎస్సీకి కొత్త కార్యదర్శిగా నవీన్‌నికోలస్
- ఎస్సీ, ఎస్టీ గురుకులాల సెక్రటరీగా కె. సీతాలక్ష్మి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో మరోసారి ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఆదివారం 9 మంది ఐఏఎస్ అధికారులను, ఓ ఐఎఫ్ఎస్ అధికారిని రేవంత్ రెడ్డి సర్కార్ ట్రాన్స్‌ఫర్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ప్రక్షాళన చేపట్టిన తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. టీఎస్పీఎస్సీ కొత్త కార్యదర్శిగా ప్రభుత్వం ఐఏఎస్ నవీన్ నికోలస్‌ను నియమించింది. ఫిషరీస్ కమిషనర్‌గా బి. గోపికి అదనపు బాధ్యతలు అప్పగించింది. బీసీ సంక్షేమ శాఖ కమిషనర్‌గా బి. బాలదేవి, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి కమిషనర్‌గా అనిత రామచంద్రన్, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్‌గా హన్మంతరావు, ఉద్యానవన డైరెక్టర్‌గా కె. అశోక్ రెడ్డి, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా ఎం. నిర్మల కాంతి వెస్లీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల కార్యదర్శిగా కే. సీతాలక్ష్మి, హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌గా జి. ఫణీంద్ర రెడ్డి, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్‌గా ఐఎఫ్ఎస్ అధికారి వీఎస్ఎన్వీ ప్రసాద్‌లను నియమించింది.



# టీఎస్ కాదు.. ఇక టీజీ..

**మొదటిపేజీ తరువాయి**

ఆమోదం తెలిపినట్లు ఇక నుంచి వెహికల్స్ నంబర్ ప్లేట్లపై టీజీగా రిజిస్ట్రేషన్ జరగనున్నట్లు మంత్రులు తెలిపారు.మరోవైపు.. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' పాటను తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదిస్తూ కేబినెట్ తీర్మానం చేసినట్లు వివరించారు. రాష్ట్ర చిహ్నాన్ని కూడా మార్చేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రులు చెప్పుకొచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలోనూ మార్పులు చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణ తల్లి అంటే ఎవరినో ఊహించుకునే తల్లి కాకుండా తెలంగాణ ప్రజల మనసుల్లో ఉన్న రూపాన్ని తీసుకొస్తామని మంత్రులు వివరించారు. అయితే.. వీటి మార్పుల విషయంలో.. రాష్ట్రంలోని అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలు తీసుకుని, ప్రజల ఆమోదం మేరకు మార్పులు చేయనున్నట్టు మంత్రులు పేర్కొన్నారు. మరోవైపు.. ఎన్నికలప్పుడు చెప్పిన మాట ప్రకారం రాష్ట్రంలో 'కుల గణన' కూడా చేపట్టే విషయంపై చర్చించిన కేబినెట్.. దానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రులు పేర్కొన్నారు. అదే విధంగా కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి తెలిపారు. తెలంగాణ హైకోర్టుకు 100 ఎకరాలు కేటాయింపుపై కూడా మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని తెలిపారు. మరోవైపు.. రాష్ట్రంలోని.. 65 ఐటీఐ కాలేజీలను అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలుగా అప్‌డేట్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. వీటితో పాటు.. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాభిక్ష ఇచ్చి విడుదల చేయాలన్న విషయంపై కూడా చర్చించిన మంత్రివర్గం.. కీలక నిర్ణయం తీసుకుందని మంత్రులు తెలిపారు.





# ప్రతి ఒక్కరికీ నెలకు రూ. 25 వేల పింఛన్!

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

దేశంలో అత్యధికంగా మాట్లాడుకునే భాషలలో తెలుగు భాష రెండో స్థానంలో ఉందని, అంతే స్థాయిలో సత్తా చాటుతున్న మన తెలుగు వారికి 'పద్మ' అవార్డులు దక్కడం గర్వ కారణమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం శిల్పకళా వేదికలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పద్మ అవార్డు గ్రహీతల సన్మాన సభకు రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పద్మ విభూషణ్‌అవార్డు గ్రహీతలు మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, సినీ నటుడు చిరంజీవి, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు వేళు ఆనందాచారి, దాసరి కొండప్ప, ఉమా మహేశ్వరి, గడ్డం సాంబయ్య, కేతావత్ సోమ్ లాల్, కూరెళ్ల విఠలాచార్య లను సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కవులను, కళాకారులను గుర్తించి ప్రోత్సహించడం ప్రభుత్వాల భాద్యత అని అలా జరగనపుడు మన భాష, సాంప్రదాయాలు అంతరించి పోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. భాష, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందని రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకం అవ్వాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక మంచి సంప్రదాయానికి పునాది వేసేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పుట్టి వారికి వచ్చిన కళలలో రానిస్తున్న కళాకారులకు చప్పట్లు, దుప్పట్లే మిగులుతున్నాయని వారి కనీస అవసరాలకు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. కళాకారులను ప్రోత్సహించేందుకే పద్మ అవార్డు గ్రహీతలకు సన్మాన సభ ఏర్పాటు చేశామని ఇది రాజకీయాలకు అతీతమైన సభ అని అన్నారు. అవార్డు గ్రహీతలకు 25 లక్షల రూపాయల నగదు బహుమతి, ప్రతి నెల 25 వేల పెన్షన్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు.



**వెంకయ్యనాయకుడు.. తెలుగు వారికి గర్వకారణం**

భారత దేశంలో అత్యధిక దూరం రోడ్డు మార్గంలో ప్రయాణించి ప్రజల సమస్యలు తెలుసుకున్న ఏకైక నాయకుడు వెంకయ్య నాయుడని అలాంటి వారు దేశ ఉప రాష్ట్రపతిగా పని చేయడం మన తెలుగు వారికి గర్వ కారణమని అన్నారు. భవిష్యతుతలో వారు రాష్ట్ర పతి పదవిని కూడా చేపట్టాలని ఆకాక్షించారు. ఒకటి రెండు సినిమాలు విజయవంతమవగానే గర్వ పడే నటులు ఉన్న ఈ రోజులలో 46 సంవత్సరాలు నిర్విరామంగా 150 కి పైగా సినిమాలు చేసి కూడా నిగర్విగా ఉండటం ఒక చిరంజీవికే చెల్లిందని కితాబునిచ్చారు. కవులు, కళాకారులు, భాషా, సాంప్రదాయాలను కాపాడు కునేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడు ముందంజలో ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సినీ నటుడు చిరంజీవి ల చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు గ్రహితలకు నగదు బహుమతి 25 లక్షల రూపాయల చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సినిమాటోగ్రాఫి, రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సంస్కృతిక, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

**అవార్డు గ్రహీతలకు నగదు బహుమతిని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి**

ప్రతిష్టాత్మక పద్మ అవార్డులకు ఎంపికైన వారిని తెలంగాణ సర్కార్ సత్కరించింది. చిరంజీవి, వెంకయ్య నాయుడుకు పద్మ విభూషణ్ అవార్డు ను ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. చిరంజీవి, వెంకయ్య నాయుడుకుతో పాటు మరికొంతమంది కవులకు, కళాకారులకు అవార్డులు ప్రకటించింది కేంద్రప్రభుత్వం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల్లో ఉండి వారి ఎంచుకున్న కళలకు జీవితాంతం సేవ చేసినందుకు వారికి పద్మ అవార్డులు రావటం నిజంగా ఆనందదాయకం అన్నారు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "చిరంజీవి, వెంకయ్య నాయుడు గారికి పద్మ విభూషణ్ రావటం సముచితం. కవులకు, కళాకారులకు అవార్డు వస్తున్నాయి కానీ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. ప్రతి ఒక్క పద్మశ్రీ అవార్డు గ్రహీత కు పాతిక లక్షల రూపాయల నగదు బహుమతిని ప్రకటిస్తున్నాం. కళలను బ్రతికించుకోవాలంటే అందరూ రాజకీయాలకతీతంగా ముందుకు రావాలి అన్నారు రేవంత్ రెడ్డి. వెంకయ్య నాయుడు చిరంజీవి గారి చేతుల మీదుగా పద్మశ్రీ బాటిల్ రైతులకు నగదు బహుమతి అందజేయాలని కోరుతున్నాం. అంతేకాకుండా ప్రతి నెల వారి ఖర్చులకోసం పెన్షన్ అందిస్తున్నాం..పాతిక వేల రూపాయల పింఛన్ కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వెంకయ్య నాయుడు గారికి రాష్ట్ర పతి పదవి కూడా దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పద్మ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగువారికి పద్మ అవార్డులు వరించడం మనందరి అదృష్టమన్నారు. ముఖ్యంగా వెంకయ్య నాయుడు, నా అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవికి ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు. తాను మెగాస్టార్ చిరంజీవికి పెద్ద అభిమానిని అని చెప్పారు. చిన్నప్పటి నుంచి సినిమాలను చూస్తున్నానని అన్నారు. సినీ రంగంలో ఆయన ఎదిగిన తీరు అందరికీ ఆదర్శమన్నారు. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. బ్లడ్ బ్యాంక్ లాంటివి స్థాపించి గొప్ప మనసు చాటుకున్న వ్యక్తి అన్నారు.













## తల్లితో కలిసి ఉండటం ఇష్టం లేక

# కూతురు ఆత్మహత్య..

ఉతరప్రదేశ్‌లోని మీరట్‌లో విషాదం చోటుచేసుకుంది. తల్లితో కలిసి ఉండటం ఇష్టం లేక ఓ బాలిక ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. భర్త చనిపోయిన ఓ మహిళ తన 17 ఏళ్ల కూతురు, 8 ఏళ్ల కొడుకుతో కలిసి మీరట్‌లో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇంతకు ముందు ఆ కుటుంబం వేరే ఇంట్లో ఉండేది. ఈ ఏడాది జనవరి 8న ప్రస్తుతం ఉంటున్న ఇంట్లోకి మారింది. కానీ ఆ బాలిక ఇంట్లో తల్లి, తమ్ముడు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

సమాచారం మేరకు ఘటనాస్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం హాస్పిటల్‌కు పంపించారు. అయితే సూసైడ్ చేసుకున్న ఆ బాలిక చాలాకాలంగా తన తమ్ముడితో కలిసి ముజఫర్‌వనగర్‌లోని తన మేనత్త ఇంట్లో ఉండేది. అయితే 2020లో ఓ యువకుడు ఆ బాలికపై అత్యాచారం చేశాడు. దీంతో ఆ సమయంలో పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి జైలుకు తరలించారు.

అయితే కొన్ని రోజుల క్రితం ఆ బాలిక తల్లి.. ఆమెను, తన తమ్ముడిని మేనత్త ఇంటి నుంచి బలవంతంగా తీసుకొచ్చినట్లు పోలీసులు తమ విచారణలో తెలిపారు. ఆ బాలిక మేనత్త దగ్గరే ఉంటానని చెప్పినా కూడా తల్లి ఇందుకు ఒప్పులేదని చెప్పారు. దీంతో తల్లి దగ్గర ఉండటం ఇష్టం లేకే ఆ బాలిక సూసైడ్ చేసుకున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



## భారత్ మాతా కి జై అని గట్టిగా అనండి..

# అనడం లేదని మంత్రి ఫైర్!

తాను ప్రసంగం చేస్తున్న సభలోని వారు "భారత్ మాతా కీ జై" అనలేదని కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి అసహనాన్ని వ్యక్తం చేశారు. ఆమె ప్రస్తుతం కేరళలో పర్యటిస్తున్నారు. ఆ సమయంలో ఆమె కోజికోడ్ లో జరిగిన యువజన సదస్సులో పాల్గొన్నారు. ఆమె యువతను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రసంగం మొత్తం ముగిసిన తరువాత సభలోని వారందరూ కూడా " భారత్ మాతా కీ జై" అన అనాలని తెలిపారు. కానీ ఆమె అనుకున్నట్లు అక్కడ వారు భారత్ మాతా కీ జై అనే స్లోగన్ ఇవ్వలేదు. దీంతో మంత్రి కొంత అసహనానికి గురైయ్యారు. దీంతో దేశం పట్ల గౌరవం లేని వారు ఈ సభలో ఉండాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొన్నారు.

ఈ క్రమంలో ఓ మహిళను ఆమె భారత్ మాతా మీ తల్లి కాదా అని ప్రశ్నించగా ఆమె ఏమి సమాధానం చెప్పలేదు. దీంతో ఆమెను సభ నుంచి బయటకు వెళ్లిపోమ్మని గట్టిగా అన్నారు. దేశం గురించి గర్వంగా చెప్పుకోలేని వారు ఈ సభలో ఉండాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. కేంద్ర మంత్రి అన్న మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కొందరు ఆమెకు మద్దతు తెలుపుతుంటే మరికొంత మంది మాత్రం ఆమెను వ్యతిరేకిస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**శాలిగౌరారం ,విశాలభారతి :** వ్యవసాయం బోరు వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు అక్కడి కక్కడే మృతి చెందిన సంఘట న శాలిగౌరారం లో ఆదివారం చోటుచేసుకుంది. శాలిగౌరారం ఎస్ ఐ సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.శాలిగౌరారం గ్రామానికి చెందిన రైతు జోగు మల్లయ్య (48) ఆదివారం ఉదయం రోజు మాదిరి గానే జాలోనిగూడెం శివారు లోని పొలం వద్దకు వెళ్ళాడు.. పొలం లో తిరిగి బోరు మోటార్ వద్దకు వెళ్ళాడు. విద్యుత్ మోటార్ నీరు పోయక పోవడం వల్ల అక్కడ ఉన్న సర్వీస్ వైర్ ను పరిశీలిస్తుండ గా తేలిన వైర్ రైతు మల్లయ్య చేతికి తాకడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. విగత జీవి గా పడి ఉన్న మృతుడు మల్లయ్యను గొర్రెల కాపరులు చేసి కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రమాద స్థలికి వెళ్లి మల్లయ్య మృత దేహాన్ని చూసి బోరున విలపించారు. మృతుడు మల్లయ్యకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని కుమారుడు అరవిందు పిర్యాదు మేరకు ఎస్ ఐ సతీష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్ట్ మార్టర్ నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. మృతుడు పేద రైతు అయినందున ప్రభుత్వం ఎక్స్ గ్రేసియా చెల్లించి ఆదుకోవాలని పలువురు కోరారు.

# చట్టానికి తూట్లు సిండికేట్‌కి కోట్లు

**భద్రాచలం, విశాలభారతి:**



నియోజకవర్గంలో మద్యం సిండికేట్లు పిసా చట్టం ఉన్న కూడా గిరిజనుల లైసెన్సును దొంగలించి మరీ యదేచుగా చట్టాన్ని అతిక్రమించి మద్యం వ్యాపారం చేయటం చట్ట వ్యతిరేకం అయినా సరే లైసెన్స్ పొందిన అసలు గిరిజనలు వ్యాపారం చేయకుండా గిరిజనేతర వ్యాపారస్తులు చట్టాన్ని తమ చేతులకు తీసుకొని మద్యం దందా నిర్వహించటం ఏజెన్సీ ప్రాంతంలో దారుణమైన అంశం పీసా చట్టాన్ని తుంగలో తొక్కి గిరిజనేత్ర బడా వ్యాపారవేత్తలు డబ్బులు ఎర్ర వేసి చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవటం చట్ట వ్యతిరేకం ఎక్సైజ్ అధికారులు కూడా జరుగుతున్న చట్ట ఉల్లంఘననీ సమర్ధించినట్టు ఉంటుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేకమైన చట్టాలు ఆదివాసుల అభివృద్ధికి రూపొందించబడితే గిరిజనేతర బడా వ్యాపారవేత్తలు ఆ చట్టాలను అతిక్రమించి దొడ్డిదారిన లైసెన్సులను తమ ఆధీనంలోకి తీసుకొనియదేచ్ఛగా మద్యం వ్యాపారాన్ని కొనసాగించడం ఏంటని ఎక్సైజ్ శాఖని ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా మద్యం సిండికేటుగా ఏర్పడి తమకు నచ్చినట్లుగా రేట్లు నిర్ణయించి గల్లీకొక బెల్ట్ షాపును ఏర్పాటు చేసి భద్రాచలం డివిజన్లో ఎన్నడూ లేని విధంగా మద్యం వేరులై పారిస్తున్నారు దీనికి రాజకీయ నాయకుల అండదండ ఉందని కొందరు గుసగుసలాడుతున్నారు. ఈ వ్యవహారం ఎక్సైజ్ శాఖ వారికి తెలవదా అని కొందరు ప్రశ్నిస్తున్నారు ఒకరి లైసెన్స్ మీద ఇంకొకరు వ్యాపారం చేయటం నేరం చట్ట విరుద్ధం అయినా సరే పబ్లిక్ గా మద్యం వ్యాపారాన్ని సిండికేట్గా ఏర్పడిబెల్ట్ షాపులకు తరలించి అధిక మొత్తంలో మద్యం మద్యం ప్రియుల వద్ద డబ్బులు లూటీ చేయటం దారుణమైన చర్య మద్యం టెండర్లు వేసిన ఆదివాసి లైసెన్స్ దారులు మద్యం షాపులను నడపకపోవడం వలన దొంగలకు తాళాలు ఇచ్చినట్లుగా ఉంది. ఇదే అదునుగా భావించిన మద్యం వ్యాపారులు అందిన కాడికి సామాన్య మద్యం తాగే ప్రజల వద్ద పందికొక్కుల డబ్బులు బొక్కుతూ వాళ్ల ఆదాయాన్ని మరింతగా పెంచుకుంటూ పోతున్నారు. బడి గుడి అనే తేడా లేకుండా హైవే రోడ్ల మధ్య మద్యం షాపులను ఏర్పాటు చేసుకొని మద్యాన్ని విక్రయించటం వల్ల అనేక ప్రమాదాలకు నెలవుగా మద్యం షాపులు తయారయ్యాయి. అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నసిండికేట్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని బంధాలను పాటించకుండా విచ్చలవిడిగా మద్యాన్ని బెల్ట్ షాపుల రూపంలో అమ్ముతున్న వ్యాపారుల పైన ఎక్సైజ్ శాఖ కొరడా జలపించాలని కొందరు విజ్ఞప్తి చేస్తున్నారు.



## భగత్ యూత్ కమిటీ ఎన్నిక

**నూతనకల్, విశాలభారతి :** మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో భగత్ యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చూడి విజయ్ రెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గౌరవ అధ్యక్షులుగా మారోజు సదానంద చారి,మండలి సతీష్ లు, ఉపాధ్యక్షులుగా కట్టపోలోజు సతీష్, ప్రధాన కార్యదర్శి గా దాసరి మహేష్, సహాయక కార్యదర్శి గా తీపి రెడ్డి దిలీప్ రెడ్డి,కోశాధికారి గా బాత్క మనోజ్, సాంస్కృతిక విభాగం గా కట్టపోలోజు వెంకటాచారి, క్రీడా విభాగంగా పబ్బతి సుమన్ లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా భగత్ యూత్ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికై, గ్రామంలో గల పేదవారికి తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డీలర్స్ యూనియన్ ఎన్నిక

**సూర్యాపేట, విశాలభారతి:** శాలివాహన అగ్రి ఎంప్లాయిస్, డీలర్స్ అసోసియేషన్స్ నూతన కార్యవర్గంను ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వివిధ అగ్రికల్చర్ మందుల కంపెనీలలో పనిచేస్తున్న శాలివాహన అగ్రి ఎంప్లాయిస్, డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్షులుగా కల్పగిరి ఉపేందర్, కార్యదర్శిగా పాలవెల్లి యాకస్వామి, కోశాధికారిగా మొగిలిచర్ల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా చిలువేరు సాయిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కల్పగిరి ఉపేందర్మాట్లాడుతూ శాలివాహన అగ్రి ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కానుగుల రాము, మోదిని నాగేశ్వరరావు,ఆరూరి వెంకన్న, వెంకటేశ్వర్లు నరేష్,శ్రీశైలం, శ్రీను యాకన్న సైదులు,గణేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## 16న కార్మిక బంద్ విజయవంతం చేయాలి

**సిఐటియు మండల కన్వీనర్ దుండి వీరన్న**

**మరిపెడ, విశాలభారతి:** కేంద్రంలో దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న సార్వత్రిక సమ్మెలో భాగంగా జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని సిఐటియు మరిపెడ మండల కన్వీనర్ దుండి వీరన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని తానంచర్ల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిల్డింగ్ అండ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధ) సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పులయ్య,తో కలిసి దుండి వీరన్న పాల్గొని, మాట్లాడుతూ.. కార్మిక చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు .అంతేగాక రైతు వ్యతిరేక నల్ల చట్టాల ద్వారా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందన్నారు .నల్ల చట్టాలను రద్దు చేస్తున్నామని తాత్కాలికంగా వాయిదా వేసి, మళ్లీ ఆ చట్టాలు అమలుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ఉద్యోగ ఉపాధ్యాయ, సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని ఆయన ఈ సమ్మెను విజయవంతం చేయడం సిఐటియు అగ్రభాగాల ఉంటుందన్నారు .

ఈ నేపథ్యంలో మండలంలో ఉన్న అసంఘటిత రంగ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, పెద్ద ఎత్తున తరలివచ్చి సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పోలేపాక వెంకన్న, కార్యదర్శి దేసోజు ఉపేంద్ర చారి, కోశాధికారి తేజవత్ భాస్కర్, ఉపాధ్యక్షులు గజ్జల దేవేందర్, సహాయ కార్యదర్శి తేజవత్ సిద్దు, కార్యవర్గ సభ్యులు వెంకన్న, సురేష్, మాలు, వేణు, తదితరులు ఉన్నారు.



## మండలి చైర్మన్ గుత్తాకు జ్ఞాపిక అందజేత

**చిట్యాల, విశాలభారతి:** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమ నేత బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు,జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, సైదులు సీనియర్ నాయకులు రూపని యాదయ్య,రూపనీ బిక్షం గుత్తా యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**జిల్లా సెక్టోరియల్ అధికారి జనార్దన్**

**సూర్యాపేట, విశాలభారతి:** 2003లో స్థాపించబడిన దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవలు అందించడం అభినందనీయమని జిల్లా సెక్టోరియల్ అధికారి జనార్దన్ అన్నారు. కీ.శే దశరథ హరికృష్ణ స్థాపించిన ఈ సంస్థ ద్వారా దాశరథ హరికృష్ణ స్మారక వార్షిక పోటీలను నిర్వహించి ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు, మెడల్స్, షీల్డ్ లను అందజేశారు. దశరథ మెమోరియల్ ఫౌండేషన్ నూ కీ.శె. హరికృష్ణ స్థాపించగా ఈ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో హరికృష్ణ స్మారక వార్షిక పోటీలు నిర్వహించడమే కాకుండా రూ 10వెలు స్కాలర్షిప్ అవార్డు అందేయడం, ఆహార వితరణ, హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు వివరించారు. సేవ చేసే వారిని ప్రతి ఒక్కరు అభినందించాలని భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల ఉన్నతి కొరకు పాటుపడేందుకు ప్రతి ఒక్కరు సంస్థకు సహకరించాలని కోరారు. అంతకు ముందు కీర్తిశేషులు హరికృష్ణ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు, మెడల్స్, షీల్డ్ లు బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ కే.సురేష్ కుమార్, పట్టణ ఇన్చార్జి లింగాల శ్రీనివాస్, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింత రెడ్డి రామలింగారెడ్డి, ఉపాధ్యాయులు కోటయ్య, తాళ్లపాక సాలయ్య, అభిమల్ల రాకేష్‌తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రగతి వారోత్సవాలు

**మోతె, విశాలభారతి :** ఆదివారం మండల పరిధిలోని మామిళ్ళగూడెం శ్రీ వెంకటేశ్వర విద్య నిలయంలో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ జానీ మియా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అనంతరం ప్రగతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిన్ అజారుద్దీన్ మాట్లాడుతూ.. 31 వసంతాలలో ఎందరో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించారని ప్రతి సంవత్సరం 20 నవోదయ 30 సైనిక్ ఏకలవ్య సీట్లు 200 పై చిలుకు గురుకుల సీట్లను సాధించిన ఏకైక సంస్థ ఆజాద్ కోచింగ్ సెంటర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు దుశేర్ల సత్యనారాయణ, ఎంఈఓ గోపాలరావు,గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, పేరెంట్ కమిటీ



మెంబర్స్, డైరెక్టర్ సయ్యద్ మియా, ఉపాధ్యాయ బృందం గజ్జి సైదులు, నవ్వులే పుల్లయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

**తొర్రూరు, విశాలభారతి:** రెగ్యులర్ కాకుండా మిగిలిన కాంట్రాక్టు అధ్యాపకులను వెంటనే క్రమబద్ధీకరించాలని ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగల నారాయణ కోరారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు, ఎస్సీ ఎస్టీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో హనుమకొండలో రాష్ట్రమంత్రి కొండా సురేఖను కోరారు. ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. పలు సాంకేతిక కారణాలతో అనేకమంది కాంట్రాక్టు అధ్యాపకులు కాకుండా మిగిలిపోయారని, జనరల్ కళాశాలల్లో 25 మంది ఒకేషనల్ కళాశాలల్లో 411 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులర్ కాలేదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి వారి సర్వీసులను క్రమబద్ధీకరించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా ప్రభుత్వమని, అధ్యాపకుల సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తామని మంత్రి సురేఖ హామీనిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల కరుణాకర్, ఆర్షం జనార్ధన్, నాయకులు బన్న ఐలయ్య, భూక్యారాజు, కిషన్, రాము తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి విధానాలను ప్రతిఘటిద్దాం

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్**

**దేవరుప్పుల, విశాలభారతి:** మతోన్మాద బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్అన్నారు. ఆదివారం దేవర్పులమండల కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం లు ఉమ్మడిగా నిర్వహించినటువంటి కార్మిక కర్షక ఐక్యత మండల సదస్సుకు సిఐటియు మండల కార్యదర్శి బసవ రామచంద్రం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని,ప్రజలకు అవసరమైనటువంటి నిత్యవసర సరుకుల ధరలు పెంచి ఇబ్బందుల గురి చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన రవాణా రంగంలో రైల్వే, రోడ్లు, విమానాలు,సహజవాయువులు బొగ్గు, మైనింగ్, ఓడరేవులను, అలాగే ఎల్ఐసి ,టెలికాం ఇంకా అనేక ప్రభుత్వ రంగాలను మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో దేశంలోని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేయగా రైతంగమంతా ఏకమై దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా సంవత్సరం కాలం పాటు రైతులు చారిత్రాత్మక పోరాటం చేసి మోడీ మెడలు వంచి నల్ల చట్టాలను వెనక్కి కొట్టారని, కార్మిక రంగాన్ని దెబ్బ తీసి కార్మికుల హక్కులను కాలరాస్తూ స్వతంత్రానికి ముందు కార్మికులు కొట్లాడు సాధించుకున్నటువంటి కార్మిక హక్కులను 47 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను తిరిగి చీకటి రోజుల్లోకి నెట్టి కార్మికులతో వెట్టిచాకిరి చేయించే విధంగా ఉన్నటువంటి 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని,వ్యవసాయ కార్మికులకు పని దొరకాలనే ఉద్దేశంతో వామపక్షలు యుపిఏ 1 గవర్నమెంట్ లో పోరాట చేసి సాధించుకున్నటువంటి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ బడ్జెట్లో నిధులు నిధులను తగ్గిస్తూ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 100రోజుల నుండి 200 రోజులకు పెంచాలని, ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరించినటువంటి విధానాల వల్ల దేశం150 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయి దివాలా తీసిందని, బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను ఆలంబిస్తూ వాటి నుండి ప్రజల దృష్టి మరల్చడం కోసం ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టించి మత విద్వేషాలు రెచ్చగొట్టి మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందని,తద్వారా తిరిగి మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తుందని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26 నుండి ఫిబ్రవరి 16వ తారీకు వరకు వివిధరూపాల్లో కేంద్రంలో 10 సంవత్సరాల అధికారంలో ఉన్న బిజెపి దేశ ప్రజానిక వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి ఎండగడతామని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి తద్వారా దేశ రాజ్యాంగాన్ని , లౌకిక వాదాన్ని రక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బత్తిని వెంకన్న, ఉప్పల ఐలయ్య, గడ్డం యాదగిరి, చింత రామచందర్, చింత అశోక్, భాషాపాక ఎల్లయ్య, గుడిశాల రాములు, ఉత్తపు ఐలయ్య, జోగు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## చెస్‌తో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుంది

**జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్**

**సూర్యాపేట, విశాలభారతి:** చెస్‌తో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరాణా మర్చంట్ అసోసియేషన్ భవన్ లో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. చెస్‌తో చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. సూర్యాపేటలోనే ఎక్కువగా టోర్నమెంట్స్ నిర్వహించడం హర్షనీయమని అన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతితోపాటు షీల్డ్స్ అందజేశారు. బాలుర విభాగంలో ఎస్ ప్రణీత్, రాహుల్, వివేక్, శ్రీ వాస్తవ లు, బాలికల విభాగంలో చిద్విలాసిని, వర్షిణి, మేఘన లు వివిధ విభాగాలలో ప్రథమ బహుమతులను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సాయికుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్.సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శి లింగారెడ్డి, కోశాధికారి మురళి, సంయుక్త కార్యదర్శి కవిత, ఆర్బిటర్ లు వరప్రసాద్, రవి, కరుణాకర్, జానయ్య, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన పారిజాత నరసింహ



**చిట్యాల, విశాలభారతి:** వెలిమినేడు గ్రామానికి చెందిన 10వ వార్డు సభ్యులు మేడి మల్లేష్ తండ్రి మేడి రాములు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం రాములు పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాంగ్రెస్ గ్రామశాఖ కార్యదర్శి చిరగొని శ్రీశైలం,సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ,గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మంకాల లింగయ్య, కాటం సత్తయ్య, గోలి మహేష్, దేశబోయిన మల్లేష్,శంకర్ రెడ్డి,మేడి రాములు తదితరులు నివాళులర్పించారు.



# శ్రీకృష్ణ యాదవ యూత్ సహాయం

**దేవరుప్పుల, విశాలభారతి:** కొత్తకాలని చెందిన తోటకూరి యాదయ్య ఈ మద్యాకాలంలో స్వర్గీయులైనారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి తన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి దేవరుప్పుల శ్రీ కృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో 2క్వింటాల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యూత్ అధ్యక్షులు తోటకూరి సంతోష్, ఉపాధ్యక్షులు లోడంగి అశోక్, కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, కోశాధికారి కాసాని వినయ్, యూత్ సభ్యులు చెన్నబోయిన విజయ్ కుమార్, తోటకూరి నరేష్. వేల్పుల మహేష్, తోటకూరి సంతోష్, కాసాని లింగ స్వామి, తోటకూరి నవీన్, కాసాని ధనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

- సీఎంను విమర్శించే స్థాయి అగ్గిపెట్టె రాజుకు లేదు
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, విశాలభారతి :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నాడు మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాడు స్వతంత్ర జడ్పిటిసిగా గెలుపొంది ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు.
2009లో లీటర్ పెట్రోల్ తీసుకుని ఒక రూపాయి పెట్టి అగ్గిపెట్టె తీసుకోలేని ఉద్యమ నాయకుడు హరీష్ రావుని ఎద్దేవ చేశారు.తెలంగాణ కోసం అసలైన ఆత్మ బలిదానం చేసిన, తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన అమరుడు శ్రీకాంత చారి అని మరొకసారి గుర్తు చేశారు. డ్రామాలు అంటేనే కెసిఆర్ కుటుంబమని, సినీ నటుల కంటే గొప్ప నటులు కెసిఆర్,హరీష్ రావు అని అన్నారు. మా నాయకుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఓటమిని తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో దొంగ పాలన చేసినందుకు ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కార్యక్రమంలో బట్టుపల్లి సర్పంచ్ నియోజకవర్గ నాయకులు తోలెం నాగేశ్వరరావు , నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ మిట్టపల్లి నితిన్ , మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు , మండల కార్యదర్శి షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



# ఓటరుగా నమోదు చేసుకోవాలి

**అడ్డగూడూరు, విశాల భారతి:** మండల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు 01/11/2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులు అయినవారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి. అడ్డగూడూరు తాహశీల్దార్ కార్యాలయంలో ఫిబ్రవరి 06 2024 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇట్టి దరఖాస్తు కావాల్సిన పత్రాలు డిగ్రీ మెమో, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో, లతో గెజిటెడ్ ఆఫీసర్ తో సంతకం చేయించుకుని తాహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు



# నిజాయితీకి నిలువుటద్దం చామకూరి బుడ్డయ్య

**బీసీ సంఘం ఘన నివాళి**

**గరిడేపల్లి, విశాలభారతి :** పొనుగోడుకు చెందిన చామకూరి బుడ్డయ్య నీతి నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచాడని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య అన్నారు.
చామకూరి బుడ్డయ్య సంతాప సభలో పాల్గొన్న వారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం వారు మాట్లాడుతూ మనిషి ఎంత కాలం జీవించమన్న ది ముఖ్యం కాదని తను జీవించిన కాలములో సమాజానికి ఏ మేరకు ఉపయోగపడ్డాడు అనేది ముఖ్యమని, ఏ మనిషి కూడా ఎల్లకాలం భూమ్మీద జీవించి ఉండడని తను నమ్మిన సిద్ధాంతాల కోసం తన వర్గ ప్రజల ఆశయ సాధన కోసం, వారి అభ్యున్నతి కోసం జీవించడమే గొప్ప లక్షణమని అలాగే తన జీవితకాలం మొత్తం కూడా పేద ప్రజల ఆశయ సాధన కోసం జీవించిన బుడ్డయ్య త్యాగధనుడు కొనియాడారు. కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు కాసాని సైదులు, యల్లబోయిన సింహాద్రి , చిలక రాజు, శ్రీను పాల్గొన్నారు.

# ఆదాయపు పన్ను టిడిఎస్ పై సెమినార్

- జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలోని డ్రాయింగ్, డిసబర్స్మెంట్ అధికారులకు ఆదాయ పన్ను శాఖ, టీడీఎస్ పై హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 6 న ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదాయ పన్ను టీడీఎస్ పై సెమినార్ నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇట్టి సెమినార్ కి జిల్లా లోని డ్రాయింగ్ అండ్ డిసబర్స్మెంట్ అధికారులు డిడివో తప్పక హాజరు కావాలని ఒక ప్రకటనలో తెలిపారు.



# హైదర్ నగర్ అభివృధికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. డివిజన్ పరిధిలోని కిందికుంట చెరువు వాకర్స్ కమిటీ సభ్యులు పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కిందికుంట చెరువు వాకర్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్క్,వాకింగ్ ట్రాక్ ను మరింతగా అభివృద్ధి చేయాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కింది కుంట చెరువును అభివృద్ధి చేస్తామని,పార్కు ను అన్ని హంగులతో సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని , వాకింగ్ చేసుకోవడానికి వచ్చే ప్రజలకు,వృద్ధులకు,పిల్లలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కిందికుంట చెరువు వాకర్స్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




# కార్యకర్తలకు కన్న తండ్రీ వర్ధెల్లి బుచ్చీరాములు

- నెమ్మాది వెంకటేశ్వర్లు
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**సూర్యాపేట, విశాలభారతి :** కార్యకర్తలకు కన్న తండ్రీ లాంటి వారు వర్ధెల్లి బుచ్చి రాములు అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఎంవిఎన్ భవన్ లో జరిగిన బుచ్చి రాములు ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంధర్భంగా నెమ్మాది మాట్లాడుతూ బుచ్చి రాములు పేద కుటుంబంలో పుట్టి ఎర్రజెండా చేత పట్టి చిన్నతం లోనే పోరాటాలకు దగ్గరయ్యాడని ఆయన అన్నారు. సిపిఎం పార్టీ సూర్యాపేట ఆఫీస్ కార్యదర్శిగా పని చేసి కొద్దీ కాలములోనే తుంగతుర్తి,సూర్యాపేట ఉమ్మడి డివిజన్ వ్యాపితంగా కూలీ, భూమి పోరాటాలు నడిపి పేద వర్గాలకు అండగా ఉద్యమాలు నిర్మించాడని నెమ్మాది తెలిపారు. పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులుగా,వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పని చే శాడన్నారు.1989 సంవత్సరం నుండి 1995 వరకు సూర్యాపేట తాలూకాలో జరిగిన నిర్బంధాలు, హత్యలు దాడులు , దౌర్జన్యాలు ఎదుర్కోవడంలో కార్యకర్తలకు మనో దైర్యం కల్పించడంలో బుచ్చి రాములు పాత్ర మర్వలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. యాదగిరి రావు , మట్టిపల్లి సైదులు పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎలుగూరి గోవింద్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం రాములు, సీఐటీయూ జిల్లా అద్యక్షుడు ఎం రాంబాబు, కిరాణా ప్యాన్స్ మర్చంట్ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీ నారాయణ, వర్కింగ్ జర్న లిస్టుల తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ముగిసిన బంజర్ ప్రీమియర్ లీగ్
- ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపాడు, విశాలభారతి :** జిల్లా బూర్గంపాడు మండలం బంజర్ ప్రీమియం లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నాడు ముగిసాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా పినపాక నియోజక వర్గం శాసనసభ్యులు అనంతరం గెలిచినటువంటి విన్నర్ అండ్ రన్నర్ జట్లను అభినందిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన క్రమశిక్షణ కెప్టెన్సీ మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అంతేకాకుండా క్రీడల వలన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి విజయతీరానికి చేరడానికి సహాయపడతాయని అంతేకాకుండా క్రీడలతో పాటు చదువుకొని క్రమాన్ని శిక్షణతో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించవచ్చు అని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి మరెన్నో ఎన్నో క్రీడలు ఆడడానికి ప్రోత్సహిస్తానని క్రీడల వలన చెడు మార్గము పట్టకుండా ఎంతో దోహదపడతాయని సూచించారు. అనంతరం గెలిచిన జట్టులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉద్యోగులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు అండగా ఉంటాం

**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**

**పటాన్ చెరు,విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కష్టాలు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలోని ఆటో స్టాండులో ఆటో డ్రైవర్లను ఆదివారం హరీష్ రావు కలిసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం ప్రవేశ పెట్టడం మూలంగా రోజు వారీ జీవనం కొనసాగడం కష్టంగా మారుతోందని, ఆత్మహత్యలు చేసుకునే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని ఆటో డ్రైవర్లు తమ అవేదనను మాజీ మంత్రి హరీష్ రావు తెలియచేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి సమస్యపను పరిష్కరింపజేస్తామని ఆటో డ్రైవర్లకు భరోసా ఇచ్చారు. హరీష్‌రావు వెంట ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిఎంఆర్ ఆటో యూనియన్ అధ్యక్షులు గూడెం మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# మాల మహానాడు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ జయప్రకాష్

**అడ్డగూడూరు, విశాలభారతి:** రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా అడ్డ గూడూరు గ్రామానికి చెందిన మాల మహానాడు సీనియర్ నాయకులు వెలిజాల ప్రవీణ్ జయప్రకాశను ను సంస్థ జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ వి ఎల్ రాజు ఆదివారం నాడు హైదరాబాదులో మాల మహానాడు కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎలిజాల ప్రవీణ్ కు నియమాకపు ఉత్తర్వులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ వి ఎల్ రాజు మాట్లాడుతూ ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని, నియామకం రెండు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. మాల జాతి ఆత్మ గౌరవాన్ని, సామజికన్యాయం, రక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్న దళిత విచ్చిన్న వివాదమైన SC వర్గీకరణకు వ్యతిరేకంగా బలమైన పోరాటం నెరవేరుస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమితులైన ఎలిజాల ప్రవీణ్ తెలియజేస్తూ ఈ పదవిలో నన్ను నియమించిన మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ వివల్ రాజుకి కృతజ్ఞతలు తెలియజేస్తు మాల జాతి హక్కుల కోసం వారి భవిష్యత్తు కోసం రాజిలేని పోరాటం చేస్తానని, సామజిక ఆర్థిక రాజకీయ జీవన సమానత్వం కోసం కృషిచేస్తానని ఎలిజాల ప్రవీణ్ తెలియజేశారు. ఈ నెల మూడోవ వారంలో మాలల సమరబేరి సభను జిల్లాలో నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిట్యాల విశాలభారతి:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందరూ కలిసి చదువుకున్నారు. ఎవరి జీవితాల్లో వారు స్థిరపడిపోయారు. దాదాపు 35సం.ల తరువాత పూర్వ విద్యార్థులు అందరూ ఒకేచోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.198889 సం.లో 10వ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం చిట్యాల శివారులోని రంగస్థలం హోటల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిరుమర్తి యాదయ్య, జడల మల్లేశం, పొత్కనూరి మధు, జిల్లా గోవర్ధన్, సోమిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామలింగం, మల్లికార్జున్ రెడ్డి, పల్లె వెంకన్న, దాడి అరుణ, ఏళ్ల వెంకన్న, వరలక్ష్మి, హేమ, రామకృష్ణ, రమ, శ్యామల, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటాం

**సర్పంచ్ పొన్నాల హేమలత, మధుసూదన్ రెడ్డి**


**భీమదేవరపల్లి,విశాలభారతి:** సర్పంచ్ పదవి లేకున్నా గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని మండలంలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల హేమలత మధుసూదన్ రెడ్డి లు పేర్కొన్నారు.ఆదివారం కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం గ్రామస్తులు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో గ్రామాభివృద్ధికి, గ్రామ ప్రజలకు విశిష్టమైన సేవలు అందించి అన్ని రకాలుగా సహాయపడ్డ గ్రామ పంచాయతీ సిబ్బందికి, గ్రామస్థాయి అదికారులకు సర్పంచ్, ఉప సర్పంచ్, పాలక వర్గ సభ్యులకు శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ గుప్తా ,శిఖ బాబు,వేల్పుల రాజయ్య, చంద్రమౌళి,మ్యాకల సదనందం, శిఖ క్రాంతి,శిఖ సురేష్, ఉపసర్పంచ్ వెంకన్న, మీసా మహేష్, కొంగల స్వరూప, మద్దె సరోజన, ఖాత విజయపాల్ రెడ్డి, మేకల రాజు, మేకల శ్రీలత, వేల్పుల పాపమ్మ, వేల్పుల ప్రతాప్, బోడ కవిత, నాయిని రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నగరంలోని పబ్బుల్లో డ్రగ్స్ దందా


- మరో ముఠా అరెస్ట్

**13 గ్రాముల కొకేన్, 10 గ్రాముల ఎండిఎంఏ స్వాధీనం**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదరాబాద్‌లో డ్రగ్స్ అమ్ముతున్న మరో ముఠాను మాదాపూర్ ఎస్ఓటి పోలీసులకు పట్టుబట్టారు. కాగా ఇటీవల నార్సింగి డ్రగ్స్ కేసులో ఆర్టిస్ట్ లావణ్య, కోకాపేట్ ప్రాంతాల్లో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న వ్యక్తి అరెస్టయిన విషయం మరువక ముందే ఆదివారం మరో డ్రగ్స్ ముఠాను పోలీసులు గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మాదాపూర్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ పబ్బుల్లో డ్రగ్స్ విక్రయాలు చేస్తున్నట్లు క్రమంలో మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేశారు. బెంగళూరు,ముంబై,గోవా నుంచి డ్రగ్స్ తెచ్చి.. మదాపూర్ నోవాటెల్ ఆర్టిస్ట్రీ, ఎయిర్ లైవ్ క్లబ్ రోగ్, క్లబ్ రాక్ పబ్బుల్లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వారి నుంచి 10 గ్రాముల ఎండీఎంఏ తో పాటు కొకైన్ ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్‌తో పట్టుబడిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily


## కొలిక్కి వచ్చిన జనసేన, టీడీపీ సీట్ల సర్దుబాటు

- చంద్రబాబుతో భేటీ అయిన పవన్
- అభ్యర్థుల ఎంపికపై దృష్టి
- త్వరలో అభ్యర్థుల ప్రకటన

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేయాలని నిర్ణయానికి వచ్చిన టీడీపీ, జనసేనలు.. అభ్యర్థుల ఎంపికపై దృష్టిపెట్టాయి. ఈ నేపథ్యంలో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో రెండు పార్టీల అధినేతలు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. సీట్ల సర్దుబాటుపై ఈ భేటీలో ఇరుపార్టీలు..దాదాపు స్పష్టతకు వచ్చాయి. ఇప్పటికే మూడుసార్లు సమావేశమైన చంద్రబాబు, పవన్ కల్యాణ్.. ఉమ్మడి మేనిఫెస్టో, సీట్ల సర్దుబాటుపై విడతలవారీగా చర్చించారు. ఇక నాలుగు రోజులుగా హైదరాబాద్‌లోనే మకాం వేసిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్.. ఆయా పార్టీల అభ్యర్థుల ఎంపికపై విడివిడిగా కసరత్తు చేశారు. తాజాగా ఉండవల్లిలో భేటీ అయిన ఇద్దరు అధినేతలు..కీలక అంశాలపై చర్చించారు. జనసేన పోటీ చేసే స్థానాల్లో టీడీపీ ఆశావహులకు..టీడీపీ పోటీ చేసే స్థానాల్లో జనసేన ఆశావహులకు ఇరు పార్టీల అధినేతలు సర్ది చెప్పనున్నారు. మండపేట, అరకు స్థానాల్లో పోటీ చేస్తామని ఇప్పటికే స్పష్టత నిచ్చిన చంద్రబాబు ఆయా స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను కూడా ప్రకటించారు. దానికి పోటీగా..రాజానగరం, రాజోలు స్థానాల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటించారు పవన్ కల్యాణ్. దీంతో మిగిలిన సీట్లపై స్పష్టత రావాల్సి ఉంది. కొందరు నేతలు త్యాగాలకు సిద్ధం కావాలని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా నేతలకు ఇప్పటికే చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. పొత్తులో సీటు సర్దుబాటు కాని నేతలకు..పార్టీ, ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే సిట్టింగ్ స్థానాల్లో ప్రస్తుత ఎమ్మెల్యేలకే అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. దీంతో పట్టు, విడుపులకు సిద్ధంగా ఉన్నట్టు చంద్రబాబు సిగ్నల్ ఇచ్చారు .

# టీడీపీ ముఖ్యనేతల సెగ్మెంట్లపై వైసీపీ ఫోకస్

- వైనాట్ 175 అంటున్న జగన్
- సర్వేల్లో నెగిటివ్ వచ్చిందంటూ ఎమ్మెల్యేలు, ఎంపీల సీట్లు గల్లంతు
- మంగళగిరిపై కన్నేసిన జగన్ సర్కార్



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వైనాట్ 175 అంటున్న జగన్ ఆ దిశగా పెద్ద కసరత్తే చేస్తున్నారు. సర్వేల్లో నెగిటివ్ వచ్చిందంటూ ఎమ్మెల్యేలు, ఎంపీల సీట్లు గల్లంతు చేస్తున్నారు. టికెట్ దక్కని సిట్టింగులు పార్టీని వదిలేస్తున్నా పట్టించుకోకుండా.. ఆయ సెగ్మెంట్లకు కొత్త ఇన్చార్జిలను ప్రకటిస్తున్నారు. ఆ క్రమంలో టీడీపీకి కంచుకోట లాంటి సీట్లు, ఆ పార్టీ ముఖ్యనేతలు పోటీ చేసే నియోజకవర్గాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. మరీ ముఖ్యంగా కుప్పం, మంగళగిరి, హిందూపురం, టెక్కలి సెగ్మెంట్లపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. రెండోసారి ముఖ్యమంత్రి పీఠంపై కన్నేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైనాట్ 175 అంటూ.. అభ్యర్థుల మార్పులు చేర్పులు మొదలుపెట్టారు. ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశానికి ఒక్కటంటే ఒక్కసీటు రాకుండా చేసి ఆ పార్టీని భూస్థాపితం చేయాలని కంకణం కట్టుకున్నారు. అందులో భాగంగా తెలుగుదేశం కంచుకోట లాంటి సీట్లు, ముఖ్యనేతలు బరిలో దిగే నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వైసీపీలోని కీలక నేతలకు అక్కడి బాధ్యతలు అప్పగించి నిరంతరం సమీక్షిస్తున్నారు. ఈ సీట్లలో పాగా వేసేందుకు సామ, దాన, దండోపాయలన్నీ వినియోగించడానికి రెడీ అవుతున్నారు. మిగిలిన నియోజకవర్గా సంగతి ఎలా ఉన్నా.. ముఖ్యంగా మూడు, నాలుగు సీట్లపై సీఎం జగన్ ఎక్కువ ఫోకస్ పెట్టినట్టు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడ తెలుగుదేశం విజయాన్ని అడ్డుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారట.. తెలుగుదేశం అధినేత చంద్రబాబు పోటీ చేసే కుప్పంతోపాటు ఆయన కుమారుడు లోకేశ్ బరిలో ఉండే మంగళగిరి, బావమరిది బాలకృష్ణ నియోజకవర్గం హిందూపురం, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడు సెగ్మెంట్ టెక్కలిపై స్పెషల్ ఫోకస్ పెట్టారంటున్నారు. అందుకే ఆ నాలుగు నియోజకవర్గాల బాధ్యతలను వైసీపీలోని ఇద్దరి కీలక నేతలకు అప్పగించారు. ముఖ్యంగా చంద్రబాబు పోటీ చేయనున్న కుప్పం బాధ్యతలు ఆయన చిరకాల రాజకీయ ప్రత్యర్థి అయిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అప్పగించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి సొంత నియోజకవర్గం కన్నా కుప్పంపైనే పెద్దిరెడ్డి ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం నేతలను కనీసం నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారు. వరుసగా ఏడు సార్లు కుప్పం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన చంద్రబాబు నియోజకవర్గంలో మున్సిపాలిటీలు సహా పంచాయతీలు, జెడ్పీటీసీలను వైసీపీ పెద్దసంఖ్యలో కైవసం చేసుకుంది. చంద్రబాబును ఆయన సొంత నియోజకవర్గంలోనే అడుగు పెట్టనివ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారంటే.. వైసీపీ ఈసీటుపై ఎంత ముందస్తుగా దృష్టిసారించిందో అర్థం చేసుకోవచ్చు.. దాంతో ఎప్పుడూ లేనంతంగా చంద్రబాబు సైతం పదేపదే కుప్పంలో పర్యటించి శ్రేణులకు భరోసా ఇవ్వాల్సి వస్తోంది. అలాగే తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ పోటీ చేయనున్న మంగళగిరిలో మరోసారి పాగా వేయాలని సీఎం జగన్ పట్టుదలతో కనిపిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో గెలుపోటములను డిసైడ్ చేసే చేనేత కార్మికులను ప్రసన్నం చేసుకునేందుకు ఏడాది ముందు నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. ఆ సామాజికవర్గంలో ఉన్న కీలక నేత గంజి చిరంజీవిని తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలో చేర్చుకున్నారు. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని కాదని గంజి చిరంజీవికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. పార్టీలో నెంబర్ 2గా ఉన్న విజయసాయిరెడ్డికి మంగళగిరిలో గెలుపు బాధ్యతలు అప్పగించారు. లోకేశ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాల్సి ఉండటంతో వైసీపీ లీడర్లు అక్కడ పనులు మెల్లగా చక్కబెడుతున్నారని తెలిసింది. ఈ విషయాన్ని గ్రహించిన లోకేశ్ తక్షమే అప్రమత్తయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు.



## పేషెంట్ కు 'పోకిరి' సినిమా చూపిస్తూ సర్జరీ

- గుంటూరు జనరల్ ప్రభుత్వ ఆస్పత్రిలో అరుదైన సర్జరీ
- మెలకువలో ఉండగానే మెదడు ఆపరేషన్
- ప్రభుత్వ వైద్య రంగంలో ఇదే మొదటిసారి

**ఆంధ్రప్రదేశ్,విశాలభారతి:** గుంటూరు జనరల్ ప్రభుత్వ ఆస్పత్రిలో అరుదైన సర్జరీ జరిగింది. పెషెంట్‌కు ఇష్టమైన సినిమా చూపిస్తూ.. బ్రెయిన్ ట్యూమర్ సర్జరీని విజయవంతంగా పూర్తి చేశారు వైద్యులు. ప్రైవేటు ఆసుపత్రులకు పరిమితమైన అత్యాధునికి చికిత్సలు ప్రభుత్వాసుపత్రిల్లో విజయవంతంగా పూర్తి చేస్తున్నారు వైద్యులు. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వ వైద్యరంగంలో తొలిసారిగా రోగి మెలకువలో ఉండగానే మెదడు ఆపరేషన్ చేశారు గుంటూరు జీజీహెచ్ వైద్యులు.పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం ఐలాపురంనకు చెందిన పండు అనారోగ్యానికి గురయ్యాడు. జనవరి రెండో తేదిన అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని గుంటూరు జనరల్ ఆసుపత్రికి తీసుకువచ్చారు కుటుంబసభ్యులు. అప్పటికే కుడిచేయి, కాలు చచ్చు పడిపోయాయి. దీంతో వైద్యులు ఆసుపత్రిలో చేర్చుకుని అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో మెదడులోని ఎడమ భాగంలో ఉండే మోటార్ కార్టెక్స్‌లో కణితి ఉందని నిర్ధారించారు. దీని కారణంగానే కాలు చేయి చచ్చుబడినట్లు రోగి బంధువులకు తెలిపారు వైద్యులు. అయితే రోగికి శస్త్ర చికిత్స చేసి కణితి తొలగించాలని వైద్యులు సూచించారు. మెదడులోని సున్నితమైన భాగం కావడంతో రోగి మెలుకువగా ఉన్నప్పుడే ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని సూచించారు. ఆపరేషన్ జరిగే సమయంలో ప్రాణానికే ప్రమాదం జరిగే అవకాశం ఉందని వైద్యులు రోగి బంధువులకు తెలిపారు. అయినప్పటికీ శస్త్ర చికిత్స చేయాలని బంధువులు వైద్యులకు తెలిపారు. దీంతో వైద్యులు రోగికి సర్జరీ చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో రోగికి ఇష్టమైన హీరో మహేష్ బాబు అని తెలుసుకుని, అందులో పండుకి ఇష్టమైన పోకిరి సినిమా వేసి అతను చూస్తుండగా ఆపరేషన్ చేయడం మొదలు పెట్టారు.వైద్యులు రోగితో మాట్లాడుతూ డాక్టర్లు చెప్పిన విధంగా కాలు చేయి కదుపుతుండగా మెదడులోని సున్నితమైన భాగాలకు దెబ్బ తగలకుండా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ప్రొఫెసర్ సత్యనారాయణ మూర్తి, పెంచలయ్య చెప్పారు. దీన్ని అవేక్ సర్జరీ అని వైద్య పరిభాషలో అంటున్నారని మెదడులోని ఇతర భాగాలకు ఎటువంటి సమస్య రాకుండా ఇలాంటి శస్త్ర చికిత్స చేస్తుంటారని తెలిపారు. అపరేషన్ పూర్తైన తర్వాత రోగి పూర్తిగా కోలుకోవడంతో పండును డిశ్చార్జ్ చేశారు. కాలు చేయి వీక్ నెస్ తగ్గి, రోగి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు చెప్పారు.



## జనసేనలో చేరిన వైసీపీ ఎంపీ

- బాలశౌరిని కండువా కప్పి ఆహ్వానించిన పవన్
- జగన్ పై హాట్ కామెంట్స్ చేసిన బాలశౌరి
- త్వరలో అన్ని విషయాలు బయటపెడతా

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వైసీపీకి గుడ్ బై చెప్పిన ఎంపీ బాలశౌరి.. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. చేరిక అనంతరం సభలో మాట్లాడిన బాలశౌరి.. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి అనేది ఎక్కడా కనిపించడం లేదన్నారు. జనసేనలోకి వచ్చినందుకు ఆనందంతో తనకు ఊపిరి ఆడటం లేదన్నారు. వైఎస్సార్ హయాంలో ఎంపీగా చేసినప్పుడు తనకు చాలా తృప్తిని ఇచ్చిందని తెలిపారు. గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేక పోయామని చెప్పారు. పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని బాలశౌరి మండిపడ్డారు. దమ్ము, ధైర్యంతో గొంతు ఎత్తే వ్యక్తి పవన్ అని చెప్పుకొచ్చారు. పవన్‌తోనే ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో పవన్ ఉన్నారు కనుకే రాష్ట్రంలో కొద్దో..గొప్పో ప్రజాస్వామ్యం అమలు అవుతోందన్నారు. చాలా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రయత్నించినా రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదన్నారు. జగన్ ప్రభుత్వం టెండర్ పిలిస్తే ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. అమరావతి రాజధానికి ప్రతిపక్షంలో ఉండగా జగన్ సంపూర్ణ మద్దతు ఇచ్చారని.. అధికారంలోకి వచ్చాక మాట మార్చారని ఎంపీ బాలశౌరి ధ్వజమెత్తారు. రాజధాని ఇక్కడే ఉంటుందని చెప్పి 2019లో ఓట్లు అడిగింది గుర్తులేదా..? అని ఎంపీ ప్రశ్నించారు. 2024లో ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారో జగన్ చెప్పాలని నిలదీశారు. వందల కోట్లు పెట్టి "సిద్ధం" మీటింగ్‌లు, హోర్డింగ్స్ పెడుతున్నారని.. ఇంతకీ వైసీపీ దేనికి "సిద్ధం"..? పారిపోవడానికి "సిద్ధ"మా..? అని సెటైర్లేశారు. దేవుడు జగన్ ఒక్కరికే కాదు.. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, సునీతకు కూడా ఉన్నారని.. అన్ని చూస్తున్నాడని తెలిపారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీలో జరిగినవన్నీ తనకు తెలుసన్నారు. రానున్న రోజుల్లో అన్నీ వివరిస్తానని ఆయన అన్నారు. తన పెదన్నయ్య చిరంజీవికి అన్ని అవార్డులు వచ్చాయని.. భారతరత్నమాత్రమే మిగిలి ఉందని అన్నారు. తన శ్రేయస్సు కోరుకునే వ్యక్తి తన చిరంజీవి అని చెప్పారు. తన రాజకీయ జీవితం ఇకపై పవన్ కళ్యాణ్‌తోనే అని ఎంపీ తెలిపారు. పార్టీలో తనకు ఏ బాధ్యత ఇచ్చినా ఒక సైనికుడిలా పని చేస్తానని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. కాగా.. బాలశౌరి సభకు వేలాది మంది తరలి వచ్చారు. ఎంపీ మాట్లాడుతున్నంత ఈలలు, కేకలు, నినాదాలతో అభిమానులు హోరెత్తించారు.

## మంత్రి కాకాణికి సీబీఐ క్లీన్ చిట్

- ఛార్జిషీట్‌లో వివరాలు పేర్కొన్న సీబీఐ అధికారులు
- సయ్యద్ హయత్, షేక్ ఖాజా రసూల్ నిందితులని వెల్లడి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నెల్లూరు కోర్టు ఫైళ్ల మిస్సింగ్ కేసులో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఉపశమనం దక్కింది. ఆయనకు సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చింది. నేరం జరిగిన తీరు పట్ల మంత్రి కాకాణికి అవగాహన లేదని, ఫైళ్ల మిస్సింగ్ కేసులో ఆయన పాత్ర లేదని కేంద్ర దర్యాప్తు సంస్థ తేల్చింది. సయ్యద్ హయత్, షేక్ ఖాజా రసూల్‌లను సీబీఐ దోషులుగా పేర్కొంది. దొంగతనాలు అలవాటున్న వీరే కోర్టులో ఉన్న బ్యాగ్ దొంగిలించారని చార్జ్ షీట్‌లో స్పష్టం చేసింది. సీబీఐ తాజాగా మంత్రి కాకాణికి దోషులతో సంబంధం లేదని తేల్చిచెప్పింది. ఇక ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ పోలీసుల విచారణను సీబీఐ సమర్థించింది. ఏడాది పాటు విచారణ జరిపిన సీబీఐ అధికారులు 88 మంది సాక్షులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన 403 పేజీల చార్జ్‌షీట్ రూపొందించింది. కాగా సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వడంతో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఉపశమనం లభించింది. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధంలేదని ఆయన మొదటి నుంచి చెబుతూ వచ్చారు. సీబీఐ విచారణకైనా తాను సిద్ధమంటూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో సీబీఐ విచారణ మొదలుపెట్టిన విషయం తెలిసిందే.



## స్టేడియంలో సందడి చేసిన కేఏ పాల్

- టీమిండియా-ఇంగ్లండ్ టెస్టు మ్యాచ్ వీక్షించిన కేఏ పాల్
- ఎంపీగా పోటీ చేస్తుండడంతో తనను మ్యాచ్ కు ఆహ్వానించారని వెల్లడి
- వైజాగ్ ను ఇంటర్నేషనల్ సిటీ చేస్తానని ప్రకటన

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** విశాఖలో టీమిండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య టెస్టు మ్యాచ్ జరుగుతుండగా... ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ స్టేడియంలో సందడి చేశారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన ఆయన తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో తాను విశాఖ నుంచి పోటీ చేస్తుండడంతో తనను కూడా క్రికెట్ మ్యాచ్ కు ఆహ్వానించారని కేఏ పాల్ వెల్లడించారు. భారత్ క్రికెట్ లోనే నెంబర్ వన్ అని, ఇతర క్రీడల్లో వెనుకబడి ఉందని అన్నారు. చైనా, అమెరికా, రష్యా స్థాయికి భారత్ ఎదగాలని ఆకాంక్షించారు. 100 క్రీడాంశాల్లో భారత్ ను నెంబర్ వన్ గా చేసే బాధ్యత తనది అని కేఏ పాల్ ప్రకటించారు. క్రీడల దిశగా యువతను ప్రోత్సహించాలని, అందుకోసం వేల కోట్లు నిధులు కేటాయించాలని అన్నారు. ఇక, విశాఖను లాస్ ఏంజెలిస్, దుబాయ్ తరహాలో ఇంటర్నేషనల్ సిటీగా మార్చేద్దామని, అందుకోసం తనను ఎంపీగా గెలిపించాలని కేఏ పాల్ పిలుపునిచ్చారు.




## శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర విషాదం

- ఒకే కుటుంబంలో ముగ్గురు అపస్మానిక స్థితిలోకి
- ఏనిమిదేళ్ళ బాలిక మృతి

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం జీరుపాలేంలో భవాని అనే ఎనిమిదేళ్ళ బాలిక మృతి మిస్టరీగానే ఉంది. ఆచరణలో బాలిక మృతి చెందగా మృతురాలు అమ్మమ్మ లక్ష్మి, తల్లి సంధ్య, సోదరుడు రాజు అచేతనంగా ఇంట్లోనే పడి ఉండటం జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. అసలు వారికి ఏమైంది అనేది ఎవరికి అంతుపట్టటం లేదు. తొలుత మూకుమ్మడిగా ఆత్మహత్యలకు ప్రయత్నించారని పుకారులు రాగా, పోలీసుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. జీరుపాలెం గ్రామంలో చీకోటి నాగరాజు కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. తెల్లవారగానే నాగరాజు చేపల వేటకు వెళ్లిపోయాడు. నాగరాజు వేటకు వెళ్లిన కాసేపటికే ఇంట్లో ఉన్న అతని అత్త లక్ష్మీ, భార్య సంధ్య, కుమారుడు రాజు ఇంట్లో అచేతనంగా పడి ఉన్నారు. ఉదయం 8:30 అవుతున్న కుటుంబ సభ్యులు తలుపులు తీయకపోవటంతో ఇరుగు పొరుగు వారికి అనుమానం వచ్చి తలుపులు కొట్టగా--- అపస్మానిక స్థితిలో ఉన్న రాజు కొద్దిపాటి మెలకువతో అతి కష్టం మీద తలుపులు తీశాడు. వెంటనే ఇంట్లోని పరిస్థితిని చూసిన ఇరుగుపొరుగువారు షాక్ అయ్యారు. ఇంట్లో లక్ష్మి, సంధ్య అపస్మానిక స్థితిలో ఉన్నారు. వాళ్లల్లో భవాని అనే ఎనిమిది ఏళ్ల బాలిక అప్పటికే మృతి చెందింది. మిగిలిన ముగ్గురినీ గ్రామస్తులు వైద్యం కోసం మండలంలోని పాతర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం వారి పరిస్థితి విషమంగా ఉండటంతో శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి కి లక్ష్మి, సంధ్యా, రాజులను తరలించారు వైద్యులు. అయితే అదే రోజు సాయంత్రానికి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ముగ్గురు డిశ్చార్జ్ అయ్యి తిరిగి ఇంటికి చేరుకున్నారు. కానీ ఇప్పటికీ అసలు ఏం జరిగింది అనేదానిపై స్పష్టత రావటంలేదు. బాలిక మృతికి కారణం ఏంటి? మిగిలిన ముగ్గురు కుటుంబ సభ్యులు ఎందుకు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు అనేదానిపై బాధిత కుటుంబం ఏమీ చెప్పలేకపోతోంది. మరోవైపు దర్యాప్తు చేపడుతున్న పోలీసుల నుండి సైతం ఇంకా విచారణ కొనసాగుతుంది. జయపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు ఘటన జరిగిన వెంటనే ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ ను రంగంలోకి దింపారు. అయితే బాలిక మృతికి మిగిలిన ముగ్గురు కుటుంబ సభ్యులు అపస్మారక స్థితిలోకి వెళ్ళటానికి విష వాయువులు పీల్చడమే కారణమని అనుకుంటున్నారు.

## అర్జునుడు ఆడవాళ్లను రక్షించాడే తప్ప తూలనాడలేదు.

- సొంత చెల్లెల్ని తిట్టేవారిని ప్రోత్సహిస్తున్న జగన్ అర్జునుడా?
- సీఎం జగన్ పై పవన్ కల్యాణ్ సెటైర్లు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వైసీపీకి గుడ్ బై చెప్పిన మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఈ సాయంత్రం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంచితనానికి మారుపేరు, నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం లాంటి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పాలన సాగుతోందని ఎద్దేవా చేశారు. "వారి బాధ నిన్న వర్ణనాతీతం. ఆయన చాలా బాధపడిపోతున్నారు. ఆయనను అందరూ ఇబ్బంది పెట్టేస్తున్నట్టు, ఆయనొక అర్జునుడులాగా, మేమందరం కౌరవుల్లాగా, ప్రజలే ఆయన ఆయుధాలు అని, ప్రజలే ఆయనకు శ్రీకృష్ణుడు అని మాట్లాడుతోంటే చాలా అసహ్యంగా ఉంటోంది. అర్జునుడు ఆడవాళ్లను రక్షించాడే తప్ప, తూలనాడలేదు. జగన్ తనను తాను అర్జునుడితో పోల్చుకోవడం హాస్యాస్పదంగా ఉంది. సొంత చెల్లెలు షర్మిల గారిని అత్యంత నీచంగా మాట్లాడుతూ ఉంటే, అలా తిట్టేవారిని ఎంకరేజ్ చేసే వ్యక్తి అతను. అతను అర్జునుడుతో పోల్చుకుంటున్నాడు. తోడబుట్టిన చెల్లెలికి గౌరవం ఇవ్వని వ్యక్తి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి. సొంత బాబాయ్ ని నిర్దాక్షిణ్యంగా చంపేశారు... వాళ్లను వెనకేసుకొచ్చే వ్యక్తి ఈ ముఖ్యమంత్రి. తనను చంపేస్తామని బెదిరిస్తున్నారని వివేకా కూతురు డాక్టర్ సునీత చెబుతుంటే, ఇలాంటి వ్యక్తి అర్జునుడితో పోల్చుకుంటున్నాడు. ఎవరు అర్జునుడో, ఎవరు కౌరవులో నేను మహాభారతం స్థాయికి వెళ్లి మాట్లాడదలుచుకోలేదు. ఇది కలియుగం. అందులో ఒకటో పాదమో, రెండో పాదమో తెలియదు కానీ... మనం ఎవ్వరం కూడా శ్రీకృష్ణుడితో, అర్జునుడితో, కౌరవులతో పోల్చుకోవద్దు. మీరు జగన్, మీది వైసీపీ... నేను పవన్ కల్యాణ్, మాది జనసేన. ఎవరు మంచి వాళ్లు, ఎవరు అండగా నిలుస్తారు, ఎవరు దోపిడీదారులో ప్రజలకు బాగా తెలుసు. స్వగతం చెప్పుకోవాల్సిన అవసరం లేదు. నేను ఏ రోజూ కూడా ఆయనను తగ్గించి ఎప్పుడూ మాట్లాడలేదు. కానీ సొంత చెల్లెలికి గౌరవం ఇవ్వలేని వాడు, మనింట్లో ఆడపడుచులకు గౌరవం ఇస్తాడని నేను అనుకోవడంలేదు. వైసీపీ ఉన్న చోటే ఇంత దిగజారుడు రాజకీయం ఉంటుంది. దేశంలో ఇంత దిగజారుడు రాజకీయం ఎక్కడా చూడలేదు. నన్ను వ్యక్తిగతంగా ఎన్నిసార్లు తిట్టినా, ఎన్ని రకాలుగా మాట్లాడినా ఎందుకు బాధ్యతగా ఉన్నానంటే, రాబోయే తరాలకు ఎంతో కొంత విలువలతో కూడిన రాజకీయం చూపించడానికి" అంటూ పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## నా తలరాత రాసేది జగనే

- మంత్రి అమర్నాథ్
- సీఎంకు నేను నమ్మిన బంటును
- ఆయన నిర్ణయానికి కట్టుబడి ఉంటా
- విశాఖలో మీడియాతో మాట్లాడిన అమర్నాథ్



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** అందరి తలరాత దేవుడు రాస్తే.. నా తలరాతను సీఎం జగన్ రాస్తారు" అని మంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "జగన్‌కు నేను నమ్మిన బంటును.. ఆయన తీసుకున్న ఏ నిర్ణయానికైనా నేను కట్టుబడి ఉంటాను. వైసీపీ మళ్లీ అధికారంలోకి రావాలి.. జగన్ సీఎం కావాలి.. అవసరం అయితే ఎలాంటి త్యాగానికైనా నేను సిద్ధం. జగన్‌ను అధికారంలోకి తేవడం చారిత్రాత్మక అవసరం. జగన్ ఒక అర్జునుడు... ఆయన సైన్యంలో నేను ఒక సైనికుడిని మాత్రమే. అనకాపల్లి ఎంపీగా పోటీ చేసే అవకాశాన్ని జగన్ నాకు చిన్న వయస్సులో ఇచ్చారు" అని మంత్రి అమర్నాథ్ తెలిపారు. తహసీల్దార్ రమణయ్య హత్య ఘటన దురదృష్టకరమని.. తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఆదివారం నాడు విశాఖలో మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. ఇది సెన్సిటివ్ విషయం. పోలీసులు కేసును విచారణ చేస్తున్నారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు వైసీపీతో తప్పితే అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. పార్టీ ఎవరిని వదులుకోదు. కానీ ఎవరైనా వెళ్లిపోతే అది వారి ఇష్టమన్నారు. రైల్వే జోన్‌కు సంబంధించిన భూమిని కేంద్రానికి ఇచ్చామని స్పష్టం చేశారు. ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య రాజకీయ సంబంధాలు ఉండవని తేల్చిచెప్పారు.ఏపీను నాశనం చేయవద్దని ప్రతిపక్ష నేతలు అవాస్తవాలు మాట్లాడవద్దని మంత్రి అమర్నాథ్ హితవు పలికారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
సోమవారం, 05.02.2024
హైదరాబాద్




# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం**

**కూకట్ పల్లి, విశాలభారతి:**రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, ముచ్చింతల్ గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. ఆ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జెడి.రమేష్, పెద్దేటి జ్యోతిల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్తులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 77 సర్వే నెంబర్లో 5 ఎకరాల 32 గుంటల ప్రభుత్వ భూమి ఉందని, ఇందులో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలో పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులు హామీ ఇచ్చారని తెలిపారు. 10 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్కరికి ఇళ్ల స్థలం ఇవ్వలేదన్నారు. ఒక ప్రైవేట్ వ్యక్తి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయగా గ్రామస్తులందరూ ఇది ప్రభుత్వ భూమి అని, మా గ్రామస్తులకు చెందాలని అడ్డుకున్నారన్నారు. దీంతో సబ్స్టేషన్ నిర్మాణం నిలిచిపోగా, ప్రస్తుతం అతనికే ఈ భూమిని అప్పగించేందుకు అధికార యంత్రాంగంతో సహా పాలకులు కూడా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. గ్రామంలో మాత్రం అనేకమంది ఇళ్లస్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం తమ సంఘం ఆధ్వర్యంలో గతంలో నుండి పోరాటం చేస్తున్నామని, ఇతర ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ప్రజా సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జెడి.రమేష్ మాట్లాడుతూ 2015లో ముచింతల నుండి ఇనామ్ శేరి మీదుగా పాలమాకుల గ్రామానికి రోడ్డు వేసేందుకు అప్పటి రవాణా శాఖ మంత్రి శంకుస్థాపన చేసినప్పటికీ రోడ్డు పనులు జరగడం లేదన్నారు. రెండుసార్లు పనులు ప్రారంభించినప్పటికీ ఒక సంపన్న వర్గానికి చెందిన వ్యక్తి ఒత్తిడితో పనులు నిలిపివేశారని విమర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినప్పటికీ, ఇక్కడ ప్రభుత్వ స్థలం లేదన్న పేరుతో క్రీడా ప్రాంగణాన్ని నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామంలో ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని తప్పకుండా క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై భవిష్యత్తులో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జె.రఘు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శ్రీకాంత్, గ్రామస్తులు జెడి.యాదగిరి, శ్యామ్, యువ నాయకుడు యండి. సర్దార్, కె.పెద్ద చెంద్రయ్య, వెంకయ్య, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి దత్త సాయి ఆలయ అధ్యక్షునిగా రాజిరెడ్డి

**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని దత్త సాయి క్షేత్రంలో ఆదివారం ట్రస్టు బోర్డు కమిటీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. అధ్యక్షునిగా చందుపట్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు గన్ను శ్రీనివాస్, మడిశెట్టి అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కూన బిక్షపతి, కోశాధికారిగా మీసా మహేష్, కార్యదర్శులుగా మది శ్రీనివాస్, బండారు రత్నాకర్, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ సుధాకర్, పత్తిపాక కొమురెల్లి, మేకల వెంకన్న, మండల సురేందర్, పొన్నాల మధుసూదన్ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యవర్గం ఎన్నికలు మాజీ అధ్యక్షులు మడిశెట్టి తారాబాయి, గౌరవ అధ్యక్షుడు పెద్ది సూర్య ప్రకాశం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.




# గవర్నర్ ఇంద్రసేన రెడ్డికి ఘన సత్కారం.

- పూర్వ విద్యార్థులతోనే ఓయూ అభివృద్ధి,
- త్రిపుర నార్త్ రాష్ట్రల్లో ముందు ఉండబోతోంది
- గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి,మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డిని ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్ర ఆడిటోరియంలో ఆలూమిని అసోసియేషన్, ఓయూ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డి ప్రసంగించారు. ఓయూ వీసీ ప్రో.డి.రవీందర్, రిజిస్ట్రార్ ప్రో. లక్ష్మి నారాయణ, ఓయూ ఆలూమిని అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎ. శ్యామ్ మోహన్ ఓయూ ఫౌండేషన్ డెరైక్టర్ డా.డి.విజయ్ కుమార్, ప్రో.రాజశేఖర్, పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ మాజీ పూర్వ విద్యార్థిగా సామాజిక సేవాల్లో ముందుఉన్న ఇంద్ర సేన రెడ్డిని సత్కరించటం స్ఫూర్తి ఎనలేది అన్నారు. నల్లు ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ ఓయూ పూర్వ విద్యార్థిగా గర్వ పడుతున్న ఓయూ విద్యార్థిలా గర్వ పడేలా పనిచేస్తా అన్నారు. త్రిపుర రాష్ట్ర అభివృద్ధిని, ఉన్న అవకాశాలను వివరించారు. నార్త్ రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో త్రిపుర ముందు ఉంటుందన్న ధీమాను వ్యక్తం చేశారు. ఇది విద్యా, వైద్య, మరియు పర్యాటక రంగాల్లో ముందు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలు కళాశాలల ఆలూమిని పూర్వ విద్యార్థులు ఇంద్రసేనా రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రో.ఆర్.రమేష్ రెడ్డి, ప్రో.మనోహర్ రావు,ప్రో.రాజశేఖర్, డా.దేవరకొండ. విజయ్ కుమార్, థామస్ రామల,ప్రవీణ్ దోర్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వానికి చెప్పు దెబ్బలు తప్పవు

- కేసీఆర్ మాట్లాడకముందే అంత ఉలుకెందుకు?
- కృష్ణా జలాలపై కాంగ్రెస్ పార్టీని నిలదీస్తాం
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**విశాలభారతి,హైదరాబాద్:**తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్‌పై ఎదురుదాడి చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. నల్లగొండలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించి అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చెప్పుదెబ్బలు కొడతారన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సీఎం రేవంత్ లాలూచీ పడి ప్రాజెక్టులను అప్పగించారన్నారు. కేసీఆర్ మాట్లాడకముందే కాంగ్రెస్ నేతలు ఉలిక్కి పడుతున్నారని విమర్శించారు. కృష్ణా జలాల విషయంలో ప్రాజెక్టులు అప్పగించి.. కాంగ్రెస్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. తెలంగాణకు అసలైన ద్రోహులు కాంగ్రెస్ నేతలేనన్నారు. కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో మేమే నిలదీస్తామన్నారు. ఎవరు ద్రోహులు తేల్చుకుందామన్నారు. కేంద్రానికి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆయన మండిపడ్డారు.





# విద్యుత్ కాంతుల్లో ఓయూ

- అబ్బురపరిచేలా త్రీడి ప్రదర్శన లైట్ అండ్ లేజర్ షో
- 600 లైట్స్ 16 మిలియన్స్ రంగులతో హై ఇన్సెంటివ్ హెడ్ లైట్స్
- లేజర్ వెలుగుల ప్రాజెక్షన్ తో వర్సిటీ చరిత్ర
- ప్రత్యేక ఆకర్షణగా సాయికుమార్ వాయిస్ ఓవర్
- నా అదృష్టం గా భావిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**సికింద్రాబాద్, విశాలభారతి :** 105 ఏళ్ల పురాతనమైనప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల భవనం పర్యాటకులకు లేజర్ వెలుగులతో కనువిందు చేసింది. 12 కోట్ల రూపాయల వ్యయంతో కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక, పర్యాటక మంత్రిత్వశాఖ ఆర్ట్స్ కళాశాల భవనానికి ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ లైట్స్, ప్రొజక్షన్ షో ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జనవరి 29 రాత్రి ప్రారంభించిన విషయం తెల్సిందే. దీనితో ఓయూ మరొక రికార్డ్స్ సృష్టించి తన చరిత్ర ను తానే తిరగరాసుకుంది. ఓయూ ఇంగ్లీషు విభాగం రిటైర్డ్ ప్రొపెసర్ వై ఎల్. శ్రీనివాస్ ప్రత్యేక సూచన విన్నపము మేరకు కిషన్ రెడ్డి స్పందించారు. 600 లైట్స్,16 మిలియన్స్ రంగుల ఎంపిక..చరిత్ర ను స్మరించుకుంటూ భవిష్యత్ కు అడుగులు లేజర్ వెలుగుల ద్వారా తెలంగాణ, ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రను చెప్పేలా ఏర్పాట్లు చేశారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో 16 మిలియన్లకు పైగా రంగుల ఎంపికలతో వివిధ రంగులు మారేలా డియంఎక్స్ ప్రోటోకాల్‌ని ఉపయోగించి 600 కంటే ఎక్కువ లైట్లతో ఈ లేజర్ షోను రూపొందించారు. మూడు హైడెఫినిషన్ ప్రొజెక్టర్లు ఏర్పాటు చేసి 23, 600 లైట్లు వెలిగేలా ప్రత్యేకమైన లెన్స్ లను ఆర్ట్స్ కళాశాలకు అభిముఖంగా ఏర్పాటు చేశారు. లేజర్ వెలుగుల ప్రొజెక్షన్ ద్వారా వర్సిటీ చరిత్రను, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఓయూ పాత్రను, భారత స్వాతంత్రోద్యమాన్ని సజీవంగా, సవివరంగా తెలియజేసేలా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం 5.1 డాల్బీస్టైల్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ ఇన్‌స్టాల్ చేశారు. కథను నాటకీయంగా ప్రదర్శించేందుకు హై ఇంటెన్సివ్ బీమ్ మూవింగ్ హెడ్‌లైట్ లు జోడించారు. మొత్తం మరొక రెండు సంవత్సరాల పాటుగా లేజర్ షో నిర్వహణ బాధ్యతలు కేంద్ర ప్రభుత్వ పర్యటన శాఖ వారే పర్యవేక్షిస్తారు. ప్రతి శనివారం ఆదివారం రాత్రిపూట ఈ లేజర్ షో ప్రదర్శన సుమారు 30 నిమిషాల పాటు ఉంటుంది.ఇప్పటికే వీకెండ్ లో ఆర్ట్స్ కళాశాల కు భారీగానే స్థానికులు వస్తున్నారు.ఈ సంఖ్య రెట్టింపు ఐయ్యే అవకాశం ఉంది. మారుతున్న టెక్నాలజీని జోడించి ఇంక ఈ లైట్ షో పలు మార్పులు చేర్పులు చేయనున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి తెలిసేలా ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టామని అన్నారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా తనకు అవకాశం ఇచ్చి ఇలాంటి బృహత్కార్యాలు చేసే అవకాశం కల్పించిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిష్టాత్మక ఆర్ట్స్ కళాశాల భవనంపై లేజర్ వెలుగుల ద్వారా చారిత్రక వాస్తవాలను కథ రూపంలో చెప్పటం ద్వారా తెలంగాణ ప్రజలను, పర్యాటకులను ఈ ప్రాజెక్టు ద్వారా కనువిందు చేయటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాలకు ప్రత్యేకమైన చారిత్రక నేపథ్యం ఉందని. ఈ ప్రాంత యువతను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దటం, సాంస్కృతిక, రాజకీయ, సాంకేతిక నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత సొంతం చేసుకుందని అన్నారు. ఓయూకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.



# ఉచిత మెగా వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి, విశాలభారతి :**కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ శారద హైస్కూల్ లో స్టార్ హాస్పటల్, సౌజన్యం తో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ఎత్తు,బరువు,రక్తపోటు,షుగర్, పల్స్,కంటి,దంత ,బిఎండి పరీక్షలతో పాటు ఈ.సీ.జీ. పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ తహ జబీన్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ తేజస్వి దంత వైద్యురాలు డాక్టర్ సుమన్ ఆప్తమాలజిస్ట్ (శ్రీ నేత్రాలయ కంటి వైద్య శాల)లు వైద్య సేవలను అందించారు. ఉచిత వైద్య శిబిరంలో 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల మానవులు అనేక వ్యాధులకు గురవుతున్నారు ఆరోగ్యమే మహాభాగ్యం కావున కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరు నిత్యవ్యాయామం, మెడిటేషన్,యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్,పాలు,పాల ఉత్పత్తులు చేపలు,గ్రుడ్లు,తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని,ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్,పొగాకు,పొగాకు ఉత్పత్తులు,ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బంద నరేంద్రబాబు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నయ్య చౌదరి,వాణి సాంబశివరావు సుబ్రహ్మణ్యం కామేశ్వరరావు రాజు గౌడ్ హాస్పిటల్స్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్టుగూడలో తప్పిన పెను ప్రమాదం

**డ్రైవర్ నిర్లక్ష్యంతో పల్టీ కొట్టిన రెడీమిక్స్ లారీ**



**సికింద్రాబాద్,విశాలభారతి :**మెట్టుగూడ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున 5 గంటలకు ఒక్కసారిగా శబ్దం రావడంతో మెట్టు కూడా పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మెట్టుగూడ మెయిన్ రోడ్ రైల్వే ఆఫీసర్స్ క్లబ్ వద్ద నాచారం ప్లాంట్ నుండి హైటెక్ సిటీ కన్స్ట్రక్షన్ సైట్ కి లోడుతో వెళుతున్న రెడ్ మిక్స్ లారీ బీభత్సం సృష్టించింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపు తప్పి డివైడర్ను ఢీ కొట్టి పల్టీ కొట్టింది ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకపోగా ఘటన స్థలి నుండి లారీని వదిలేసి డ్రైవర్ భయంతో పరారైనట్టుగా చిలకలగూడ ట్రాఫిక్ ఎస్ ఐ శ్రీధర్ శేఖర్ తెలిపారు.ఘటన జరిగిన సందర్భంలో భారీ శబ్దం రావడంతో రైల్వే క్వార్టర్స్ పరిసర ప్రాంత మెట్టుగూడ ప్రజలు భయాందోళనకు గురైనట్టుగా తెలుస్తుంది.అదేవిధంగా ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, ప్రైవేట్ ఉద్యోగులకు, సెలవు దినం కావడంతో స్థానికులు పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. చిలకలగూడ లా అండ్ ఆర్డర్ పోలీసులు లారీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అడ్మిన్ ఎస్ ఐ బాలరాజు తెలిపారు. ఘటనస్తులు వద్ద పెట్రోలింగ్ సిబ్బంది సైదులు ఆర్ దీపక్ కుమార్లు ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకున్నారు.

# ప్రమాదవశాత్తు ఉపాధ్యాయుడు మృతి

**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల మేరకు.. ఈనెల గురువారం ఉదయాన్నే లేచి బయటకు వెళుతున్న క్రమంలో కళ్ళు తిరిగి కింద పడడంతో వెంటనే ఆయన్ను కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఎంజియం హాస్పిటల్లో అడ్మిట్ చేసారు. చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు తన కుమారుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు పేర్కొన్నారు.

# హుస్నాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా సురేష్

**భీమదేవరపల్లి, విశాల భారతి:**కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పక్షాన హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా చిదురాల సురేష్ ను నియమిస్తూ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చిదురాల సురేష్ మాట్లాడుతూ తనకు సహకరించిన హుస్నాబాద్ రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్, అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, రేపల్లి రంగనాథ్ పడాల రాహుల్ తుకుంట ఆంక్ష రెడ్డి లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తరపున కష్టపడి కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించేందుకు కృషి చేస్తానని రాహుల్



గాంధీ ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కష్టపడి పనిచేసి గెలుపును రాహుల్ గాంధీ కి బహుమతిగా ఇస్తామని అన్నారు



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**29 ఏళ్లనాటి తీపి జ్ఞాపకాలు**

**షాబాద్, విశాల భారతి:**షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 19941995 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు షాబాద్ మండల పరిధిలోని నాన్ంధర్భానీపేట్ గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న రోజులను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, పద్యావతి, సుల్తానబేగం, రంగారెడ్డిలను వేదిక పైకి పిలిచి ఘనంగా సన్మానించారు. చిన్నతనంలో ఆడిపాడుతూ ఒకచోట చదివి విడిపోయిన స్నేహబంధం మళ్లీ 29ఏళ్ల తర్వాత ఒకచోట కలిసింది. తాము మళ్లీ ఇంత కాలం తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.




మూసాపేట్ లో నేను సైతం దేశం కోసం డాన్స్ సింగింగ్ కాంపిటేషన్ లో భాగంగా కళా ఉత్సవంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు




ప్రొఫెసర్ జయశంకర్ సేవాసమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ సెంటర్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిలు ఉన్నారు.





# అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమే

- పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి
- తెలంగాణలో భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీదే
- కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలి
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**పటాన్ చెరు,విశాలభారతి:**అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బీఆర్ఎస్ పార్టీకి స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని, తెలంగాణలో భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీదేనని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పటాన్‌చెరులో గెలిచామనే తీపి, మన ప్రభుత్వం రాలేదని చేదు ఉందని, ఇది తీపి చేదుల ఉగాది పచ్చడి అని చెప్పారు.ప్రజలకు మనపై ఎంతో నమ్మకం ఉన్నదని, కేవలం 1.8 శాతం ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయామని తెలిపారు. ప్రగతి భవన్‌లో 150 రూములు ఉన్నాయని ఉత్తమ్ కుమార్ అప్పట్లో ఆరోపించారని, ఇప్పుడు ఎన్ని ఉన్నాయని అసెంబ్లీ సాక్షిగా అడిగితే తల కిందికి వేసుకున్నాడని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నాం, మేమేం తొందరపడడం లేదు. మీరు చెప్పిన తేదీల్లో అమలు కాలేదు కాబట్టే ప్రశ్నిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వృద్ధులకు 4 వేల పింఛన్ ఇస్తామని ఇవ్వలేదని, జనవరిలో 2 వేల పింఛన్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇళ్లకు ఉచిత కరెంట్, 15 వేల రైతు బంధు, డిసెంబర్ 9న రుణమాఫీ లాంటి జూటా మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండి పడ్డారు. ప్రభుత్వ నిర్ణయంతో 15 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్లను రోడ్డున పడేశారని ఆరోపించారు. పింఛన్ ఎగవేత, రైతుబంధు ఇవ్వకపోడం, మాట ప్రకారం ఫిబ్రవరి 1న గ్రూప్ 1 జాబ్ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం, కరెంటు కోతలు, కాలిపోతున్న మోటార్లు...కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనా అని హరీష్‌రావు ప్రశ్నించారు. ఇండియా విపక్ష కూటమి ముక్కలవుతోంది కాంగ్రెస్ గెలిచే అకాశం లేదని కూటమి పార్టీలే చెబుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ఢిల్లీలో అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు కాబట్టి దానికి వేసే ఓటు నిరుపయోగం అన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది ఒక్క బీఆర్ఎస్ మాత్రమే అని, ఢిల్లీలో మన గొంతును బలంగా వినిపించాలంటే పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చూపాలని కోరారు. బీజేపీ రాముడి పేరుతో ఓట్లు అడుగుతోందన్నారు. మహిపాల్ రెడ్డి పటాన్‌చెరులో 150 గుళ్లు కట్టించాడని గుర్తు చేశారు. కేసీఆర్ యాదాద్రి గుడి కట్టించార కానీ ఆ పేరుతో మేం ఓట్లు అడగలేదన్నారు. పటాన్‌చెరు, మెదక్ పార్లమెంట్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ స్థానం నుండి పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, గాలి అనిల్ కుమార్ పేర్లను పరిశీలించాలని కోరారు.ఈ సమావేశంలో అటవీ సంస్థ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, మదన్ రెడ్డి, బీఆర్ఎస్ నేత గాలి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ధ్యానం ఆత్మ జ్ఞానాన్ని అందిస్తుంది

**సీనియర్ పిరమిడ్ మాస్టర్ రాము**

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ లోని నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి కేంద్రంలో ధ్యాన, ఆత్మ జ్ఞాన, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్ఞాన దాతగా సీనియర్ పిరమిడ్ మాస్టర్ ధ్యానం ఉస్మానియా వ్యవస్థాపకులు ధ్యానధర్మాసం వ్యవస్థాపకుడు రాము మాస్టర్ పాల్గొని ధ్యాన ఆత్మజ్ఞానాన్ని అందించడం గురించి తెలియజేశారు. ధ్యాన మందిరాలు గొప్ప శక్తి క్షేత్రాలని సిద్దుల గుట్టపై ఉన్న పిరమిడ్ లో ప్రతి ఒక్కరు ధ్యానం చేసి జ్ఞానాన్ని పొందాలని కోరారు. శ్వాస మీద ధ్యాస ఉంచితే చాలా అద్భుతాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణ రెడ్డి ,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నల్లగంగారెడ్డి, ఆర్డీవో బావయ్య, కూనింటి శేఖర్ రెడ్డి, సీనియర్ పిరమిడ్ మాస్టర్ బొడ్డు దయానంద్, అమరవాది శ్రీనివాస్, పెంబర్తి నారాయణ, వివిధ గ్రామాల నుండి వచ్చిన దాదాపు 800 ధ్యానులు పాల్గొన్నారు.



# పంతం ఈశ్వర్ కు నివాళులు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పంతం గణపతి, సోదరుడు పంతం ఈశ్వర్ బ్రెయిన్ స్ట్రోక్ కారణంచే ఇటీవల అకాల మరణం చెందారు.ఆదివారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ వెళ్లి పంతం ఈశ్వర్ కుటుంబ సభ్యులు పరామర్శించారు.ఈశ్వర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ నాయకులు పంతం గణపతిని,వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు.



# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు

**ఆర్మూర్, విశాల భారతి:**ఆదివారం కుద్వాన్ పూర్ గ్రామంలో ఆర్మూర్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ మాట్లాడుతూ టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుస్తారని తెలిపారు. ఈ టోర్నమెంట్ దాదాపు 45 రోజులపాటు కొనసాగుతుందని అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోని, క్రీడా స్ఫూర్తిని నెలకొల్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, డిసిసి ఉపాధ్యక్షులు పెంట ఇంద్రుడు, బీసీ అధ్యక్షులు రాజేందర్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు శశి, మండల కాంగ్రెస్ నాయకులు తుక్కన్న తోట మహేష్, కుదంపూర్ గ్రామ యువజన అధ్యక్షుడు గుండు హరీష్, నియోజకవర్గ నాయకులు, మైనార్టీ నాయకులు బబ్లు తదితరులు పాల్గొన్నారు.



# పాలమూరు న్యాయ యాత్రకు భారీ స్పందన

**అడుగడుగునా నీరజనం పడుతున్న ప్రజలు**

**కల్వకుర్తి, విశాల భారతి:**పాలమూరు న్యాయ యాత్రకు ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. మాజీ ఎమ్మెల్యే సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్రెడ్డి చేపట్టిన ఈ యాత్రకు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అడుగడుగున నీరాజనం పడుతున్నారు. ఆదివారం 4వ రోజు నారాయణపేటలో కొనసాగుతున్న యాత్రలో రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలమూరు ప్రగతి కోసం వంశీ చంద్ రెడ్డితో కలిసి నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల స్పందన చూస్తుంటే వంశీచంద్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ నుంచి అత్యధిక మెజారిటీ ఓట్లతో విజయం సాధించడం ఖాయమని ఆశాదీప్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్మూర్ అభివృద్ధికి కలిసి రావాలి

**ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**



**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ ను అభివృద్ధి చేసుకుందాం ప్రతిపక్ష నాయకులు కలిసి రావాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో ఓటమిపాలైన కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డిలు ఆర్మూర్ ను అభివృద్ధి చేసుకోవడానికి ముందుకు రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి వినయ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు జీవన్ రెడ్డి తమ పరపతిని ఉపయోగించి నిధులు తీసుకురావాలని కోరారు. గత పది సంవత్సరాలలో ఆర్మూర్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాలేదని.. కొత్త పింఛన్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. అందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయడం తో వైరల్ అయింది. ఏదేమైనా ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే సంతోషదగ్గ విషయమని కొందరు అభిప్రాయపడుతున్నారు.





# డిఎస్పీ, ఎస్సైను కలిసిన జీడిపల్లి కాంగ్రెస్ నాయకులు

**ఉర్సుకు రావాలని ఆహ్వానం**

**కల్వకుర్తి, విశాల భారతి:**నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి, ఎస్సై మాధవరెడ్డి, రాజులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 6 నుండి జీడిపల్లి గ్రామంలో జరగబోయే హజరత్ కాజా బందే నవాజ్ ఉర్సుకు రావాలని ఈ సందర్భంగా ఆహ్వానించారు. అనంతరం కల్వకుర్తికి నూతనంగా వచ్చిన ఎస్సై మాధవరెడ్డికి సన్మానం చేశారు. జీడిపల్లి హజరత్ తాజా బందే నవాజ్ జాతరకు కచ్చితంగా హాజరై ఆ దేవుడు ఆశీస్సులు తీసుకుంటామని, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడిపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు కుంబర్తి రామకృష్ణ ముదిరాజ్, జీడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు హసన్, రమేష్ గౌడ్, యాదిరెడ్డి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా భూ కబ్జా తప్పడు పత్రాలతో ఇంటి నిర్మాణం


- చోద్యం చూస్తున్న రెవెన్యూ, బల్దియా అధికారులు
- వీరికి వంత పాడుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు
- శేరిలింగంపల్లి మండలంలో రోజు,రోజుకు వెలుగు చూస్తున్న భూ.. మాయా



మదినగూడ గ్రామ సర్వే నెంబర్ 69 లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం.



గంగారం చెరువు బఫర్ లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం.



గూగుల్ లో మ్యాప్ లో కనిపిస్తున్న దృష్యం.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**ప్రభుత్వ స్థలాన్ని యదేచ్ఛగా కబ్జా చేసి ఓ అక్రమార్కుడు ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. తప్పుడు పత్రాలు సృష్టించి ఇంటిని నిర్మిస్తున్నాడు.అయినా రెవెన్యూ,జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.పేదలు ఎవరైనా ప్రభుత్వ స్థలంలో చిన్నపాటి గుడిసె వేసుకున్న.. ఆగ మేఘాల మీద అక్కడ వాలిపోయి తొలగించే రెవెన్యూ అధికారులు ఇక్కడ దర్జాగా కబ్జా చేసే నిర్మిస్తున్నా.. ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ స్థలం లో తప్పుడు పత్రాలతో ఇంటి నిర్మాణం చేస్తున్న జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21 టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో కావడం లేదు.ఈ విషయం పై పలుమార్లు ఫిర్యాదు చేసిన మండల రెవెన్యూ, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకుండా అక్రమ నిర్మాణదారుడుతో కుమ్మక్కై తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కబ్జా చేసి ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన కబ్జాదారుడుపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**తప్పుడు పత్రాలతో...**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం,మదినగూడ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 69 లో ప్రభుత్వ స్థలం ఉంది.అయితే ఓ ప్రైవేటు వ్యక్తి సర్వే నంబర్ 224 పై రిజిస్ట్రేషన్ చేయించుకున్న పత్రాలతో సర్వే నెంబర్ 69 లోని ప్రభుత్వ స్థలంలో దాదాపు 250 గజాలకు పైగా స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశాడని పేర్కొంటున్నారు.అయితే ప్రభుత్వ స్థలం కబ్జాపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన రెవిన్యూ, జిహెచ్ఎంసి అధికారులు కబ్జాదారుడికి వత్తాసు పలుకుతున్నారని వాపోతున్నారు.ఇదిలా ఉండగా శేరిలింగంపల్లి మండలం పరిధిలో గంగారాం చెరువు బఫర్ లో మరో వ్యక్తి ఏకంగా చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా 300 గజాలకు పైగా స్థలంలో యదేచ్ఛగా ఇంటి నిర్మాణం చేపట్టిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు బఫర్ లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను చేపడుతున్నరని మండల రెవెన్యూ అధికారుల దృష్టి కి తీసుకెళ్లిన పలితం లేదని స్థానికులు వాపోతున్నారు. పైగా రెవెన్యూ అధికారులు సదురు విషయం ఇరిగేషన్ శాఖ అధికారులకు సంబంధించినదని పేర్కొంటున్నారు.దానిపై మేము వారికి సమాచారం అదించామని చెప్పి నెపం ఇరిగేషన్ అధికారులపై వేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన అదిగో,ఇదిగో అంటూ కాలం వెళ్లదీస్తున్న, చర్యలు మాత్రం తీసుకోవడంలో మీన మేషాలు లెక్కిస్తున్నారన్న ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి.ఇంత జరుగుతున్నా సంబంధిత ఉన్నతాధికారులు చేష్టలుడిగి చూస్తున్నరే తప్ప చర్యలు తీసుకోవాలనే ఆలోచన కూడా చేయడం లేదని పలువురు పేర్కొంటున్నారు.ఇకనైనా మామూళ్ల మత్తులో జోగుతున్న రెవిన్యూ, బల్దియా,ఇరిగేషన్ శాఖ అధికారులపై వచ్చిన ఫిర్యాదులుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వ భూములంటే బేఖాతరు..**

శేరిలింగంపల్లి మండలం పరిధిలో చాలా చోట్ల వివాదాస్పద భూములు ఉన్నాయి. అలాగే ప్రభుత్వ భూములకు సంబంధించిన స్థలాలను గుర్తించి ప్రభుత్వ భూములు అంటూ బోర్డులను సైతం ఏర్పాటు చేసిన కబ్జాదారులను వాటిని తొలగించి యదేచ్ఛగా కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలను చేపడుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జరుగుతున్న అక్రమాలపై ఎవరైనా ఫిర్యాదు చేసిన కనీసం అటువైపు చూసిన దాఖలాలు లేవని స్థానికులు సంబంధిత శాఖ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ స్థలాలను కాపాడండి..**

గతంలో కూల్చివేసిన చోట మళ్ళీ అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి.ఈ విషయాన్ని మండల రెవెన్యూ అధికారుల దృష్టి తీసుకెళ్లిన కానీ చర్యలు తీసుకోవడంలో వెనకడుతున్నారు.వెంటనే ఉన్నాతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతున్నాం.ముద్దంగుల మల్లేష్,స్థానికుడు మదీనగూడ గ్రామం.

**మా దృష్టి వచ్చింది..**

మదీనాగూడ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 69లో చేపడుతున్న అక్రమ నిర్మాణం మా ధృష్టికి వచ్చింది. త్వరలోనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పై అదికారులకు సమాచారం అందించాం. మహేష్,శేరిలింగంపల్లి మండలం సర్వేయర్.


**పరిశీలించి చర్యలు తీసుకుంటాం..**

మదిన గూడ, గంగారాం చెరువు బఫర్ లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల పూర్తి సమాచారం సంబంధిత శాఖల అధికారులకు సమచారం అందించాం.ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.
శ్రీనివాస్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్.



## ఎక్కడ కళాకారులు గౌరవించిబడుతారో ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుంది : మెగాస్టార్ చిరంజీవి

తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా ఇస్తానని చెప్పడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. పద్మ అవార్డు గ్రహీతలను హైదరాబాద్ శిల్పకళా వేదికలో ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. పద్మ విభూషణ్ పురస్కారాలకు ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవిలతో పాటు పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన దాసరి కొండప్ప, గడ్డం సమ్మయ్య, ఆనందాచారి, కేతావత్ సోమ్ లాల్, కూరెళ్ల విఠలాచార్యలకు సీఎం రేవంత్ రెడ్డి సత్కరించారు. అనంతరం ఒక్కొక్కరికి రూ.25లక్షల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. గద్దర్ పేరుతో అవార్డులు ఎంతో సముచితం. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ కొంతకాలంగా నంది అవార్డులు గురించి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం తనను చాలా నిరుత్సాహపరిచిందని తెలిపారు. కానీ నంది అవార్డుల పేరును గద్దర్ అవార్డులుగా మార్చడం ఎంతో సముచితమని చెప్పారు. గద్దర్ అవార్డులను త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం ఇస్తామని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఎక్కడ కళాకారులు గౌరవించిబడుతారో ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. పద్మభూషణ్ అవార్డు వచ్చినప్పుడు ఆనందం పద్మవిభూషణ్ అప్పుడు రాలేదన్నారు. కానీ తోటి కళాకారులు, ప్రముఖులు, అభిమానులు అభినందనలు తెలిపినప్పుడు ఎంతో ఉద్వేగానికి గురయ్యానని తెలిపారు. అవార్డు ఇవ్వని ఉత్సాహం, ప్రోత్సాహం మీ కరతాళధ్వనుల ద్వారా లభించిందని.. అది చూసిన తర్వాత ఈ జన్మకు ఇది చాలు అనిపించిందని చిరు భావోద్వేగానికి గురయ్యారు. దుర్భాషలతో రాజకీయాలు దిగజారిపోతున్నాయి.. ఇక రాజకీయాల గురించి మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హుందాగా రాజకీయాలు చేసేవారని కొనియాడారు. దివంగత ప్రధాని వాజ్ పేయీకు ఉన్నంత హుందాతనం ఆయనలో ఉందన్నారు. కానీ రాజకీయాల్లో రాను రాను దుర్భాషలు, వ్యక్తిగత విమర్శలతో దిగజారపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయాల్లో మార్పు రావాలని వెంకయ్య తనతో చెప్పేవారని.. ఆ మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. కానీ ఆ విమర్శల ధాటికి తట్టుకోలేకపోయానని.. అందుకే దూరంగా వచ్చానని తెలిపారు. దుర్భాషలాడే నేతలకు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



## శ్రీముఖి గ్లామర్ కిక్..

టెలివిజన్ రంగంలో యాంకర్ గా మంచి గుర్తింపు అందుకున్న వారిలో శ్రీముఖి కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. చాలా రకాల రియాల్టీ షోలలో అమ్మడు మంచి యాంకర్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందుకుంది. ఇక ఆ తర్వాత మెల్లగా వెండితెరపై కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. మొదట జులాయి సినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మొదలైన ఆమె ప్రయాణం ఆ తర్వాత కొన్ని సినిమాలలో ప్రధాన పాత్రలు పోషించే స్థాయికి వచ్చింది. శ్రీముఖి ఎలాంటి పాత్ర చేసిన కూడా డిఫరెంట్ గా యాక్ట్ చేస్తుంది అని మంచి క్రేజ్ అయితే అందుకుంది. అయితే రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్ లో కాకుండా పాత్రలో ఎంతో కొంత కొత్తదనం ఉంటే గానీ ఈ భామ గ్రీన్ సిగ్నల్ అయితే ఇవ్వడం లేదు. ఇక ఎక్కువ కాలం అయితే టెలివిజన్ ప్రపంచంలోనే తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. అక్కడే ఆమెకు మంచి రెమ్యునేషన్స్ కూడా వచ్చాయి. ఇక అప్పుడప్పుడు సోషల్ మీడియాలో శ్రీముఖి పోస్ట్ చేసే ఫోటోలు ఏ రేంజ్ లో క్లిక్ అవుతాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక రీసెంట్ గా అమ్మడు ఒకవైపు ట్రెడిషనల్ టచ్ ఇస్తూనే మరొకవైపు తనలోని గ్లామర్ ను హైలైట్ చేసింది. బ్లాక్ కలర్ఫుల్ డ్రెస్సులలో అమ్మడు టాప్ వ్యూలో తన అందాలను మరింత అందంగా ప్రజెంట్ చేసింది. ఇక ఫోటోను చూసిన ఫాలోవర్స్ చాలా పాజిటివ్ రియాక్ట్ అవుతున్నారు. శ్రీముఖి మంచి గ్లామర్స్ రోల్స్ చేస్తే మాత్రం ఆమె కెరీర్ మరో స్థాయికి చేరుకుంటుంది అనేలా కూడా పలువురు ప్రశంసిస్తున్నారు. శ్రీముఖి ఎక్కువగా అయితే బిగ్ బాస్ షో ద్వారా మంచి క్రేజ్ అందుకుంది. ఇక తర్వాత ఆమెకు కొన్ని హీరోయిన్స్ గా కూడా అవకాశాలు వచ్చాయి. కానీ అందులో కొన్ని మధ్యలోనే ఆగిపోయాయి. ఇక మరికొన్ని రిలీజ్ అయినప్పటికీ కూడా పెద్దగా సక్సెస్ కాలేదు. ఇక ప్రస్తుతం శ్రీముఖి వీలైనంతవరకు యూట్యూబ్ అలాగే సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లలో తన క్రేజ్ పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. అలాగే అప్పుడప్పుడు పలు రియాలిటీ షోలతో కూడా సందడి చేస్తోంది. మరి ఈ గ్లామర్ తో అమ్మడు రాబోయే రోజుల్లో బిగ్ స్క్రీన్ పై ఏవైనా మంచి అవకాశాలు అందుకుంటుందో లేదో చూడాలి.

## ఘనంగా యూనిక్ లవ్ ఫిల్మ్ "ట్రూ లవర్" ట్రైలర్



మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా "ట్రూ లవర్". ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్ పై స్టార్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ప్రెజెంటర్స్ గా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను ఈ నెల 10వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకువస్తున్నారు. ఇవాళ "ట్రూ లవర్" సినిమా ట్రైలర్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ మేము నిర్మించిన బేబి సినిమా చూసినప్పుడు ఎలాంటి ఫీల్ కలిగిందో ..ఈ "ట్రూ లవర్" సినిమాలోని కొన్ని సీన్స్ చూస్తున్నప్పుడు అలాంటి ఎగ్జైట్ మెంట్ వచ్చింది. నేను మారుతి ఏదైనా సినిమాను నమ్మితేనే చేస్తాం. ఈ సినిమాను నమ్మాం. రాజా సాబ్ తో పాన్ ఇండియా సినిమా చేస్తూ డైరెక్టర్ సాబ్ మారుతి బిజీగా ఉన్నా ఈ సినిమా తెలుగు స్క్రిప్ట్ ఎలా వస్తుంది, మిగతా వర్క్స్ ఎలా ఉన్నాయి అని జాగ్రత్తలు తీసుకున్నారు. తమిళం నుంచి తెలుగులోకి వచ్చి పేరు తెచ్చుకున్న హీరోల్లో ఒకరిగా మణికందన్ గారు ఎదుగుతారు. అలాగే శ్రీ గౌరి ప్రియకు కూడా ఈ సినిమా మంచి పేరు తెస్తుంది. ఆమె ఇక్కడ రైటర్ పద్మభూషణ్, మ్యాడ్ వంటి సక్సెస్ ఫుల్ సినిమాలు చేసింది. టాలెంటెడ్ యాక్ట్రెస్. రాకేందు మౌళి గారి డైలాగ్స్ చాలా బాగుంటాయి. "ట్రూ లవర్" సినిమా ఫస్ట్ కాపీ చూసి మా ఫ్రెండ్ బన్నీ వాస్ నేను ఈ సినిమా డిస్ట్రిబ్యూట్ చేస్తానని చెప్పారు. ఆయనకు అంత బాగా నచ్చింది. రెండు రోజుల ముందుగానే ట్రూ లవర్స్ అందరి కోసం ఈ సినిమా ప్రీమియర్ షోస్ వేస్తున్నాం. ప్రేమలో ఉన్నవాళ్లు, ప్రేమించాలనుకునేవాళ్లు అందరూ ఈ సినిమాను ఇష్టపడతారు. మంచి సినిమాలు ఏ భాషవైనా ఆదరించడం మన తెలుగు ప్రేక్షకులకు అలవాటు. అలాగే "ట్రూ లవర్" సినిమాను కూడా సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా. బేబి సినిమాను హిందీ, తమిళంలో రీమేక్ చేస్తున్నాం. ఈ వాలెంటైన్ డేకు బేబి బాలీవుడ్ రీమేక్ అప్డేట్ ఇస్తాం. అన్నారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ "ట్రూ లవర్" సినిమా చూస్తుంటే నేను ఎర్లీ డేస్ లో చేసిన ఈ రోజుల్లో, బస్ స్టాప్ వంటి సినిమా మూవీస్ గుర్తొచ్చాయి. అప్పటి నుంచి ఇవాళ ప్రభాస్ గారితో రాజా సాబ్ సినిమా చేసేంత వరకు రావడం హ్యాపీగా ఉంది. ఈ సినిమాకు మీ లవర్స్ ను తీసుకెళ్లండి. మీరు మీ బాధ చెప్పనక్కర్లేదు. ఈ సినిమా రెండు గంటలు చూశాక వాళ్లే అర్థం చేసుకుంటారు. రాజా సాబ్ సినిమా గురించి అప్డేట్ తప్పకుండా ఇస్తాం. ప్రభాస్ గారి ఫ్యాన్స్ ఇస్తున్న సపోర్ట్ మర్చిపోలేను. మీరు ఆశించిన దానికంటే గొప్పగానే రాజా సాబ్ ఉంటుందని ప్రామిస్ చేస్తున్నా. అన్నారు.

## 'యాత్ర 2'ఆకట్టుకుంటోన్న ట్రైలర్



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పేదల కష్టనష్టాలను తెలుసుకుని వాటిని తీర్చటానికి చేసిన పాదయాత్ర ఆధారంగా రూపొందిన సినిమా 'యాత్ర'. దీనికి కొనసాగింపుగా రూపొందిన చిత్రం 'యాత్ర 2'. వై.ఎస్.ఆర్ పాత్రలో మలయాళ స్టార్ మమ్ముట్టి నటించగా ఆయన తనయుడు వై.ఎస్.జగన్ పాత్రలో కోలీవుడ్ స్టార్ జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ లో జరిగిన రాజకీయ పరిస్థితులు, వై.ఎస్.జగన్ పేదల కోసం చేసిన పాదయాత్ర ఆధారంగా 'యాత్ర 2' చిత్రాన్ని రూపొందించారు. ఫిబ్రవరి 8న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం 'యాత్ర 2' ట్రైలర్ను మేకర్స్ విడుదల చేశారు. ''పుట్టుకతో చెవుడు ఉందన్న దాని వల్ల మాటలు కూడా రావు. ఏదో మెషిన్ పెడితే వినపడి మాటలు వస్తాయని డాక్టర్లు చెప్పారన్నా, మాకు అంత స్థోమత లేదు'' అంటూ ఓ పేద మహిళ వై.ఎస్.ఆర్ దగ్గర తన సమస్యను చెప్పుకుంటుంది. అయితే ఆయన సెక్రటరీ ఓ వ్యక్తి మీదనే అంత ఖర్చు పెడితే రాష్ట్ర బడ్జెట్ ప్రకారం కష్టమని చెబుతారు. ''నువ్వు చెప్పింది కరెక్టేనయ్యా నాకు అర్థమైంది. కానీ మనం చేయలేమనే మాట ఈ పాపకి అర్థమయ్యేలా చెప్పు'' అనే ఎమోషనల్ సీన్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఆ తర్వాత వై.ఎస్.ఆర్ మరణం.. తర్వాత జరిగిన పరిణామాల క్రమంలో జగన్ ఓదార్పు యాత్ర, దాని వల్ల ఆయన ఎదుర్కొన్న పరిస్థితులను చూపెడుతూ చివరల్లో ఓ కళ్లు కనపడని వ్యక్తి వై.ఎస్.జగన్ పాత్రధారి జీవాతో మాట్లాడుతూ నువ్వు మా వై.ఎస్.ఆర్ కొడుకువన్నా..మాకు నాయకుడిగా నిలబడు అని చెప్పటం.. నేను విన్నాను.. ఉన్నాను అంటూ జీవా చెప్పే మరో ఎమోషనల్ డైలాగ్‌తో ట్రైలర్ పూర్తవుతుంది.

## అందాల రాజహంసలా ఆషిక రంగనాథ్



టాలీవుడ్ లో ప్రస్తుతం కన్నడ భామల జోరు కొనసాగుతోంది. ఒకప్పుడు తమిళ .. మలయాళ బ్యూటీల సందడి ఇక్కడ ఎక్కువగా కనిపించేది. కానీ ఇటీవల కాలంలో కన్నడ సుందరీమణుల హవా నడుస్తోంది. అలా కన్నడ సినిమాల నుంచి టాలీవుడ్ వైపు వచ్చిన బ్యూటీగా ఆషిక రంగనాథ్ కనిపిస్తుంది. 2016లో 'క్రేజ్ బాయ్'తో అక్కడ ఆమె ఎంట్రీ ఇచ్చింది. 'పట్టాతు అరసన్' సినిమాతో కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఆషిక, 'అమిగోస్' సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. కల్యాణ్ రామ్ జోడీగా ఈ సినిమాలో ఆమె అలరించింది. ఆశించినస్థాయిలో ఆడకపోయినా, గ్లామర్ పరంగా ఆమెకి మంచి మార్కులు పడ్డాయి. యూత్ లో ఆమెకి పెరిగిన క్రేజ్ కారణంగానే 'నా సామిరంగ' సినిమాలో అవకాశం వచ్చేలా చేసింది. 'నా సామిరంగ' సినిమా సక్సెస్ కావడంతో ఆమెకి వరుస ఆఫర్లు వస్తున్నాయని వినికిడి. తాజాగా ఆమె నుంచి వచ్చిన ఆమె పిక్స్ కుర్రకారు మనసులను కొల్లగొట్టేసేలా ఉన్నాయి. తెల్లని చీరకట్టులో ఆమె అందాల రాజహంసను గుర్తుచేస్తోంది. వెన్నెల్లో చందమామను తలపిస్తోంది. ఈ లేటెస్ట్ పిక్స్ చూసిన తరువాత ఆమె అభిమానుల జాబితాలో మరింతమంది చేరిపోవడం ఖాయమేనని అనిపిస్తుంది.

## సమ్మర్ రిలీజ్ కు రెడీ అవుతున్న లవ్ గురు

వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్ చేస్తూ సౌత్ ఫిలిం ఇండస్ట్రీలో హీరోగా ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు విజయ్ ఆంటోనీ. ఆయన తొలిసారి రొమాంటిక్ ఎంటర్ టైనర్ జానర్ లో నటిస్తున్న రోమియో మూవీ తెలుగులో "లవ్ గురు" పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో మృణాళిని రవి హీరోయిన్ గా నటిస్తోంది. "లవ్ గురు" సినిమాను విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్ పై మీరా విజయ్ ఆంటోనీ సమర్పణలో విజయ్ ఆంటోనీ నిర్మిస్తున్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇవాళ "లవ్ గురు" సినిమా రిలీజ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. సమ్మర్ లో ఈ సినిమాను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. శోభనం రోజు గదిలో భర్త ఆశ్చర్యపోతూ చూస్తుండగా..భార్య రమ్ కలిపి ఇవ్వడాన్ని పోస్టర్ లో రివీల్ చేశారు. భార్య భర్తలుగా విజయ్ ఆంటోనీ, మృణాళిని రవి క్యారెక్టర్స్ ఎలా ఉండబోతున్నాయి అనేది ఇలా సింబాలిక్ గా పోస్టర్ ద్వారా చూపించారు. త్వరలో "లవ్ గురు" సినిమా రిలీజ్ డేట్ ను చిత్రబృందం ప్రకటించనున్నారు



## మస్త్ షేడ్స్ ఉన్నాయా రా చిత్రంలోని పాటకి అనూహ్య స్పందన



తన కామెడి సీన్స్ తో ప్రేక్షకుల్ని ఎంతగానో అలరిస్తున్నాడు అభినవ్ గోమటం. తనకంటూ కామెడి పరంగా ఒక యునిక్ బేస్ ని ఈ నగరానికి ఏమైంది సినిమా ద్వారా క్రియేట్ చేసుకున్నాడు, ఆ తరువాత మీకు మాత్రం చెప్తాను సినిమాలో కూడా తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్నాడు, OTT లో రిలీజ్ అయిన సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లో కూడా తన సత్తాను చాటుకున్నాడు.. ప్రస్తుతం మస్తు షేర్స్ ఉన్నాయ్ రా అనే రొమాంటిక్ కామెడీ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు హీరోగా రానున్నాడు, ఈ చిత్రంలోని మొదటి పాట ఈరోజు రిలీజ్ అయింది.. హలో అమ్మాయి అనే ఈ పాటలో మెలడీతో పాటు సాహిత్యం కూడా అద్భుతంగా ఉంది. ఈ పాటకు కిట్టు విస్సా ప్రగడ లిరిక్స్ రాశారు.. టి సంజీవ్ అద్భుతమైన మ్యూజిక్ ని అందించారు, సిద్ శ్రీరామ్ గానంతో ఈ పాటకే అందం వచ్చిందని చెప్పొచ్చు. ఈ చిత్రం మొత్తం హీరో తన ప్రేయసి చుట్టు తిరుగుతూ తన ప్రేమ తాలూకా భావాన్ని వ్యక్తపరుస్తూ ఉంటాడు, హీరోయిన్ పాత్రలో వైశాలి రాజ్ నటించారు, ఈ సాంగ్లో అభినవ గోమటం వైశాలి రాజ్ ఇద్దరు ఫీల్ గుడ్ రొమాన్స్ ని పండించారు.. ఫిబ్రవరి 23న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తామని చిత్ర నిర్మాతలు చెప్పారు.
....

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.